RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

మహాని న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

ఆదివారం 8 నవంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 13 | సంచిక : 165 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

పాఠకులకు,
ఏజెంట్లకు,
ప్రకటకర్తలకు,
శ్రేయోభిలాషులకు

దీపావళి శుభాకాంక్షలు

దీపావళి సందర్భంగా
నేడు కార్యాలయానికి
సెలవు. సోమవారం
సంచిక వెలువడదు.
పునర్దర్శనం
మంగళవారం

మేడిగడ్డ వద్దే వారికి
సరైన శిక్ష

- కాళేశ్వరం నిర్మాణంలో భారీ తప్పిదాలు
- పాలమూరును పట్టించుకోని గత ప్రభుత్వం
- భూములు కోల్పోయే రైతులకు ఎకరాకు రూ.20 లక్షలు
- హకీంపేటలో 250 ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్
- ఈ నెల 9న కొడంగల్‌లో రూ.10 వేల కోట్ల పనులకు శ్రీకారం
- తాండూరు కందిపప్పుకు ప్రపంచ గుర్తింపు
- యాసంగిలో ఆరుతడి పంటలకే ప్రాధాన్యం
- ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు సమష్టి కార్యాచరణ



కొడంగల్

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణకు, ముఖ్యంగా పాలమూరు ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ అందుబాటులో ఉన్నప్పటికీ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోయారని ఆరోపించారు. తెలంగాణకు వరప్రదాయనిగా మారాల్సిన ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి, దాని పేరు, స్థలం మార్చి, అంచనాలు పెంచి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అప్పుడే కుప్పకూలిందని, దానికి బాధ్యత వహించాల్సిన నాయకులు ఇప్పుడు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో శనివారం నిర్వహించిన రైతుమేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అగ్రి ఎక్స్‌పో స్టాళ్లను సందర్శించి వ్యవసాయ ఉత్పత్తులు, ఆధునిక సాగు పద్ధతులను - మిగతా 3లో



దక్షిణాదికి బుల్లెట్
రైలు కానుక

- బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు 2 గంటల 10 నిమిషాలే!
- బెంగళూరు--చెన్నై మధ్య 73 నిమిషాలే
- ఏడు హైస్పీడ్ కారిడార్లకు కేంద్రం ప్రతిపాదన
- హైదరాబాద్--చెన్నై మధ్య 2 గంటల 55 నిమిషాలు
- రూ.16 లక్షల కోట్ల పెట్టుబడుల అంచనా
- 4 వేల కిలోమీటర్ల మేర హైస్పీడ్ నెట్‌వర్క్
- ఐటీ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు భారీ ప్రయోజనం

గాంధీ, నెహ్రూల స్థాయి మోదీకి ఎప్పటికీ రాదు!

- ప్రధాని మోదీపై అభిజీత్ దీపేక్ తీవ్ర విమర్శలు..
- 120 ఏళ్ల అధికారంలో ఉన్నా ఆ మహానేతలతో పోలిక సాధ్యం కాదు..
- ఎస్ఐఆర్‌పై పోరాటం ఆగదని స్పష్టీకరణ





ప్రజాస్వామ్యానికి బీజేపీ తీవ్ర నష్టం చేసింది..

- వ్యవస్థల పునరుద్ధరణకు సమష్టి కృషి అవసరం: సోనియా గాంధీ
- మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత విమర్శలు..
- ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు..
- ఆత్మకథలో రాజీవ్‌తో అనుబంధం, రాజకీయ ప్రయాణం

ఎమర్జెన్సీపై కీలక వ్యాఖ్యలు..

ఎమ్మెల్సీ ఓటు కోసం
పట్టభద్రుల క్యూ!

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు పోటెత్తిన దరఖాస్తులు!
- రెండు నియోజకవర్గాల్లో 12.69 లక్షల అప్లికేషన్లు..
- గత ఎన్నికల కంటే భారీగా పెరిగిన స్పందన..
- రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో అత్యధిక నమోదు..
- డిసెంబర్ 30న తుది ఓటరు జాబితా



హైదరాబాద్

తెలంగాణలో త్వరలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికలకు ఓటరు నమోదు ప్రక్రియకు భారీ స్పందన లభించింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 12,69,761 దరఖాస్తులు అందాయి. గ్రాడ్యుయేట్ ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఫామ్-18 సమర్పించే గడువు ముగిసింది. గత 2021 ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో వచ్చిన దరఖాస్తులతో పోలిస్తే ఈసారి సంఖ్య గణనీయంగా పెరిగింది. రెండు నియోజకవర్గాల్లోనూ పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ఓటు హక్కు కోసం ముందుకొచ్చారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి మొత్తం 5,99,394 దరఖాస్తులు అందాయి. జిల్లాలవారీగా చూస్తే రంగారెడ్డిలో అత్యధికంగా - మిగతా 3లో



చైనా క్షిపణులకు చెక్ పెట్టేందుకు అమెరికా మాస్టర్‌ప్లాన్

- రెండో ప్రపంచ యుద్ధం నాటి ఎయిర్‌బేస్‌లకు మళ్లీ కళ!
- పసిఫిక్‌లో నాలుగు ఎయిర్‌ఫీల్డ్‌ల విస్తరణకు అమెరికా ప్రతిపాదన
- రెండో ప్రపంచ యుద్ధం నాటి టినియన్ ఎయిర్‌బేస్ కూడా జాబితాలో
- ఏడాదికి 6,080 విమాన కార్యకలాపాలు నిర్వహించే అవకాశం
- ఒక్కో ప్రాంతంలో వెయ్యి మంది సైనికులతో విన్యాసాలు
- చైనా క్షిపణి దాడుల ముప్పును ఎదుర్కొనేందుకు ఏసీఈ వ్యూహం

నాలుగు నగరాలకు
ఇందిరమ్మ టవర్స్!

- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండలో నిర్మాణాలు
- నాలుగు కార్పొరేషన్లకు ఇందిరమ్మ టవర్స్
- ఇక వరంగల్‌లోనూ ఇందిరమ్మ టవర్స్
- ఇందిరమ్మ టవర్స్ విస్తరణకు సర్కారు సిద్ధం
- త్వరలోనే ఇందిరమ్మ టవర్స్ నోటిఫికేషన్
- మరో నాలుగు నగరాల్లో ఇందిరమ్మ ఇళ్లు
- పేదలకు బహుళ అంతస్తుల ఇళ్లు
- నాలుగు నగరాల్లో 480 ఇళ్ల చొప్పున నిర్మాణం



హైదరాబాద్

రాష్ట్రంలోని పేద, అల్పాదాయ వర్గాల సొంతింటి కలను నెరవేర్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ గృహ నిర్మాణ పథకాన్ని రాష్ట్రంలోని మరో నాలుగు ప్రధాన నగరాలకు విస్తరించాలని నిర్ణయించింది. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్లలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఒక్కో కార్పొరేషన్‌లో 480 ప్లాట్ల చొప్పున నిర్మించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్‌ను పది అంతస్తుల్లో నిర్మిస్తుండగా, మిగిలిన నాలుగు నగరాల్లో జీ+5 - మిగతా 3లో

చమురు శుద్ధిలో భారత్ దూకుడు

- అమెరికా, యూరప్‌పై వ్యూహాత్మక ఆధిక్యం
- చమురు శుద్ధి సామర్థ్యంలో భారత్‌కు ప్రపంచంలో నాలుగో స్థానం
- ఏడాదికి 267.1 మిలియన్ టన్నుల ప్రస్తుత సామర్థ్యం
- 2030 నాటికి 300 మిలియన్ టన్నుల లక్ష్యం
- ముడి చమురు అవసరాల్లో 88 శాతం దిగుమతులపైనే ఆధారం
- ఆరు నెలల్లో పెట్రోలియం ఎగుమతుల విలువ 27.2 బిలియన్ డాలర్లు



మహాన్ న్యూస్

వీడీసీ కమిటీల రద్దు కల్లుగీత వృత్తి రక్షణ కోసం మోకుదెబ్బ ఆధ్వర్యంలో ఐక్య ఉద్యమాలు





నిజామాబాద్ జిల్లా సభలలో మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు టీజీస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ ఈరోజు నిజమాబాద్ జిల్లా నందిపేట్ మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ టెంపుల్ ఆవరణలో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా నూతన కార్యావర్గానికి ఆత్మీయ సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ రాష్ట్ర నాయకులు కోటగిరి అరుణ్ కుమార్ గౌడ్ ూ. సాయిబాబాగౌడ్ మెరుగు శ్రీనివాస్ గౌడ్ పోగుల నగేష్ గౌడ్, లు పాల్గొని ప్రసంగించారు. ఏ నాయకులు మాట్లాడుతూ:- రాష్ట్రవ్యాప్తంగా ఎణజ కమిటీల పేరిట గౌడ కులస్తులపైన దాడులకు పాల్పడుతూ అక్రమ వాసూల్లకు పాల్పడుతూ మాట వినని వారిపైన భౌతిక దాడులకు పాల్పడుతూ సాంఘిక బహిష్కరణలు చేస్తూ వేధింపులు గురిచేస్తున్నారు దీనిని ఆపడానికి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి పీడీసీ కమిటీలు రద్దు అయ్యే వరకు పోరాడుతామని పిలుపునిచ్చారు. గౌడ కులస్తులందరూ రాజకీయ పార్టీల అతీతంగా ఐక్యంగా ఉద్యమించాలని ఐక్య ఉద్యమాల ద్వారా హక్కుల సాధన సాధ్యం అవుతుంది అన్నారు రాష్ట్రవ్యాప్తంగా బలమైన నిర్మాణంలో భాగంగా అన్ని జిల్లాల్లో మహాసభలు నిర్వహిస్తూ ఈరోజు నిజామాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని వారికీ ఆత్మీయ సన్మానం చేయడం జరుగుతుంది అన్నారు. గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి వరకు బలమైన నిర్మాణం చేయాలని మోకుదెబ్బ ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గౌడ కులస్తుల కు కుల దామాషా ప్రకారం అన్ని రంగాల్లో వాటాలు దక్కేవరకు కల్లుగీత వృత్తిని రక్షించే వరకు మోకుదెబ్బ పోరాడుతుందని అన్నారు. కల్లుగీత వృత్తి రక్షణ ఆత్మగౌరవం రాజ్యాధికారం సామజిక న్యాయం కోసం మోకుదెబ్బ పోరాడుతుందని పిలుపునిచ్చారు. తాళ్ళ రాంపూర్ వీడీసీ కమిటీకి శిక్షలు పడేవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన జిల్లా అధ్యక్షులు ఉల్లి సుధాకర్ గౌడ్ రాష్ట్ర నాయకులు నగేష్ గౌడ్ కోటగిరి అరుణ్ కుమార్ గౌడ్ మెరుగు శ్రీనివాస్ గౌడ్ జిల్లా నాయకులు చేపూరి జన్నాగౌడ్ ఉల్లి ప్రభాకర్ గౌడ్ బి రాజు గౌడ్ ఉల్లి శ్రీనివాస్ గౌడ్ రత్నాకర్ గౌడ్ దశ గౌడ్ సాయినాథ్ గౌడ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సరోజ గౌడ్ ఈశ్వర్ గౌడ్ జగదేవ్ గౌడ్ సుభాష్ గౌడ్ సుభాష్ గౌడ్ నందిపేట పట్టణ అధ్యక్షులు గంగాధర్ గౌడ్ జేమ్ దేవగౌడ్ లతోపాటు జిల్లాలోని వివిధ గ్రామాల గౌడ కులస్తులు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నూతన జిల్లా కార్యవర్గానికి గౌడ కులస్తులందరూ శాలువలు పుష్పగుచ్ఛములు పూలమాలలతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'భూభారతి' (రీసర్వే) ప్రాజెక్ట్



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ : 7-11-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. నిర్మల్ జిల్లా, నర్సాపూర్ జీ చాక్పల్లి గ్రామంలో రీసర్వే కార్యక్రమం జరుగుతుంది. ?ఈ సర్వే ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగేందుకు స్థానిక తహశీల్దార్ శ్రీకాంత్ గారు స్వయంగా ఫీల్డ్ విజిట్ చేయడం, అలాగే రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్ విలాస్ గారు జీపీఓ (జి పి ఓ) సుమలత గారు మరియు లైసెన్స్డ్ సర్వేయర్లు అరవింద్ గారు, సాయి తేజ గారు రైతులు అందరూ సమన్వయంతో ఈ కార్యక్రమంలో పాల్గొనడం రైతులందరికీ ఎంతో మేలు చేస్తుంది.

ఆర్.ఎం.పీ.అధ్యక్షుడిగా డా: మోహన్..



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేది:7-11-2026. నిర్మల్ జిల్లా ఆర్.ఎం.పీ అసోసియేషన్ అధ్యక్షుడిగా డా: మోహన్ ఎన్నికైనారు.ఈ సందర్భంగా ఆయనను కుబీర్ మండల ఆర్.ఎం.పీ సంఘం తరపున శాలువాతో సత్కరించి, హృదయ పూర్వక అభినందనలు తెలిపారు., ముమ్ముందు ఇలాంటి పదవులు ఇంకా ఎన్నో ఆదిరో హించాలని కురుకుంటున్నారు.

ముధోల్ నుంచి జాతీయ క్రికెట్ బరిలోకి.

గ్రామీణ విద్యార్థి సత్తా

అండర్-19 జాతీయస్థాయి పోటీలకు ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థి ఎంపిక



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :07-11-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ముధోల్ మండల్ గ్రామీణ ప్రాంతానికి చెందిన విట్టోలి తండా ఓ విద్యార్థి క్రికెట్ లో తన ప్రతిభను చాటుతూ జాతీయస్థాయికి ఎంపికైన ముధోల్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచాడు ప్రభుత్వం జూనియర్ కళాశాల ముధోల్ లో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పవర్ శ్రీరామ్ అండర్-19 జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యా డు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ అధ్వారంలో అక్టోబర్ 31 నుంచి నవంబర్ 3 వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రికెట్ ఎంపిక పోటీల్లో శ్రీరామ్ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాడు నవంబర్ 11 నుంచి మధ్యప్రదేశ్ లో జరగనున్న జాతీయస్థాయి మ్యాచ్ లో తెలంగాణ జట్టు తరపున ప్రతి ని ధ్యామ్ వహించనున్నాడు ముధోల్ మండలంలోని విట్టోలి తండా గ్రామానికి చెందిన శ్రీరామ్ తండ్రి అప్పారావు తల్లి పద్మ సాదరణ కుటుంబం నేపథ్యంలో నుంచి వచ్చిన క్రీడారంగంలో జాతీయ స్థాయికి ఎదగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పవర్ రామారావు పటేల్ ఎమ్మెల్యే గారు. మాజీ జెడ్పిటిసి లక్ష్మీనరసాగౌడ్ గారు శ్రీరామ్ కు శాలువాతో అభినందించారు

మెడికల్ షాపుల సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు వినతి.



మహాను న్యూస్ నవంబర్ 7 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. మేడ్చల్ జిల్లా కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు య ర మాద హరి నారాయణ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు నేడు షాపూర్ నగర్ లోని నివాసంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల డ్రగ్స్ కంట్రోలర్ శాఖ అధికారులు మెడికల్ షాపులపై నిర్వహించిన తనిఖీల అనంతరం పలు షాపులకు నిరవధిక సస్పెన్షన్లు విధించడంలో కెమిస్ట్రీ ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు దీనిపై శ్రీశైలం గౌడ్ కూన గారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం మరియు సంబంధిత మంత్రి అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కృష్ణ గౌడ్, మధు గౌడ్, సంతోష్ గౌడ్, నరేందర్ గౌడ్, శేఖర్ గౌడ్, పవన్ గౌడ్, బ్రహ్మానందం ప్రవీణ్ రాము సంగమేశ్వర్ నవీన్ అశోక్ రాజశేఖర్ శ్రీధర్ గుప్తా శ్రీధర్ రాజు విక్రమ్ సత్యనారాయణ ముకుతార్ ఆలీ, మహమ్మద్ షాకీర్ తదితర కెమిస్ట్రీలు పాల్గొన్నారు.

స్వర్గీయ పద్మశాలి బెబ్బులిపులి నల్ల నరసింహులు గారి 33వ వర్ధంతి సభలో ప్రసంగిస్తున్న మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు



తేదీ, 5,11,2026, రోజున హైదరాబాదులోని రవీంద్రభారతిలో స్వర్గీయ పద్మశాలి ముద్దుబిడ్డ పోరాటాల యోధుడు నల్ల నరసింహులు గారి 33వ వర్ధంతి సభలో ప్రసంగిస్తున్న గౌరవ పెద్దలు మాజీ ఐఏఎస్ మరియు బిసి మేధావుల కమిటీ చైర్పర్సన్ నా అన్నగారు నా అత్యంత సన్నిహితులు చిరంజీవి గారికి అభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం చిరంజీవులు గారు గత రెండు సంవత్సరముల నుండి బీసీ ఉద్యమంలో ముందు వరుసలో ఉండి బీసీల వాటాల కోసం బీసీల బాగోగుల కోసం వారి బ్రతుకుల బీసీలకు చట్టసభలలో 42% రిజర్వేషన్ కోసం మరియు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ గారు వారి యొక్క ప్రసంగంలో 42% బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పినందువలన కాంగ్రెస్ పార్టీకి బీసీ బిడ్డలు బీసీ సమాజం అందరము గంపగుత్తగా గుండు గుత్తగా ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించి ఎనుముల రేవంత్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిని చేసిన ముద్దుబిడ్డలం మేమే బీసీ బిడ్డలం మరియు మా రిజర్వేషన్ల సంగతి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మా బీసీలను పూర్తిగా విస్మరించి మరిచిపోయిందని చెప్పడానికి వారి వాగ్దానాలు నిదర్శనం మరియు మా బీసీ బిడ్డ మా నేత బిడ్డ మా చేనేత బిడ్డ మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవి గారు అహర్నిశలు కృషి చేస్తూ గత రెండు సంవత్సరముల నుండి అన్నగారి వెంబడి 24/7 నేను కూడా పాల్గొంటున్నాను అన్న గారు ఎక్కడ మీటింగ్ పెట్టిన ఎక్కడ బీసీలకు అన్యాయం జరిగిన ఎక్కడ బీసీ బిడ్డ చనిపోయిన ఎక్కడ బీసీ బిడ్డలు ఆత్మహత్యలు చేసుకున్న అక్కడ వాలిపోయే మా చిరంజీవి అన్నగారికి మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ మీరు నిన్నటి రోజున రవీంద్ర భారతి లో పాల్గొని మన బీసీ బిడ్డ మన పద్మశాలి బిడ్డ పోరాటయోధుడు అలుపెరుగని యోధుడు భూస్వాముల గుండెల్లో సింహ స్వప్నంగా పోరాడిన మా తెలంగాణ వీరుడు మా తెలంగాణ పద్మశాలి ముద్దుబిడ్డ కు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మరొక్కసారి స్వర్గస్తులు నల్ల నరసింహారెడ్డి గారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ మీ కర్నాటి,

దీపావళి సందర్భంగా సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

: ఎస్.ఐ. కృష్ణా రెడ్డి.



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేది:7-11-2026. దీపావళి పండుగ సందర్భంగా సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షనీయమైన ఆఫర్లు, డిస్కౌంట్ల పేరుతో పంపే గుర్తు తెలియని లింకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుబీర్ ఎస్.ఐ.కృష్ణారెడ్డి సూచించారు.అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని , వ్యక్తి గత, బ్యాంకు ఖాతా వివరాలు,ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ఇలాంటి లింకుల ద్వారా మోసాలకు పాల్పడే అవకాశం ఉందని ప్రజలకు హెచ్చరించారు.

కాంప్లెక్స్ కోసం కనుమరుగవుతున్న పచ్చదనం...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేది: 7-11-2026. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలో వివేకానంద చౌరస్తా వద్ద చెట్లకు రక్షణ కరువైంది.రాష్ట్ర ప్రభుత్వం నాటిన మొక్కలు ఒక్కొక్కటిగా మాయమౌతున్నాయి. ప్రైవేట్ కాంప్లెక్స్ లకు అడ్డుగా ఉన్నాయంటూ చెట్లను తొలగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం ఒక చెట్టుకు నిప్పు పెట్టగా, స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో మంటలను ఆర్పివేశారు.అభివృద్ధి పేరుతో పచ్చదనాన్ని నాశనం చేయడం సరికాదని, చెట్ల పరిరక్షణకు అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన కుబీర్ ఎం.పీ.ఓ..



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేది:7-11-2026. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని న్యూ సొంపల్లి గ్రామ పంచాయతీని ఎం.పీ.ఓ.భీమేశ్ సందర్శించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను తనిఖీ చేశారు.గ్రామంలోని పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.విద్యార్థులతో ముచ్చటించి వారి చదువుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరంబోరుబావి రీచార్జ్ నిర్మాణానికి మార్కౌట్ చేశారు. భూ గర్భ జలాల పెంపునకు రీఛార్జ్ నిర్మాణాల ప్రాధాన్యతను వివరించారు.

పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన కుబీర్ ఎం.పీ.ఓ..



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేది:7-11-2026. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని న్యూ సొంపల్లి గ్రామ పంచాయతీని ఎం.పీ.ఓ.భీమేశ్ సందర్శించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను తనిఖీ చేశారు.గ్రామంలోని పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.విద్యార్థులతో ముచ్చటించి వారి చదువుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరంబోరుబావి రీచార్జ్ నిర్మాణానికి మార్కౌట్ చేశారు. భూ గర్భ జలాల పెంపునకు రీఛార్జ్ నిర్మాణాల ప్రాధాన్యతను వివరించారు.

మహాన్ న్యూస్

అశ్వినీ కుమార్ దత్త గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

అశ్వినీ కుమార్ దత్త గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 25 జనవరి 1856 రోజున మరణము, 7 నవంబర్ 1923 ఒక భారతీయ విద్యావేత్త పరోపకారి సంఘసంస్కర్త మరియు భారత స్వాతంత్ర కార్యకర్త పుట్టింది 25 జనవరి 1856 రోజున బటాచూర్ బెంగాల్ ప్రెసిడటటన్సీ బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము, 7 నవంబర్ 1923 రోజున వయస్సు 67 సంవత్సరంలో కలకత్తా బెంగాల్ ప్రెసిడటటన్సీ బ్రిటిష్ ఇండియా భారతదేశం వృత్తులు విద్యావేత్త పరోపకారి తల్లిదండ్రులు బ్రజమోహన్ దత్త బాల్యం అశ్విని కుమార్ దత్త 25 జనవరి 1856 రోజున ప్రస్తుతం బంగ్లాదేశ్ లో ఉన్న బెంగాల్లోని బరిసా జిల్లాలోని బట్టా జోరు గ్రామంలో సంపన్న ఉన్నత వర్గానికి చెందిన బెంగాలీ హిందూ కాయస్థ భరద్వాజ దత్త కుటుంబంలో జన్మించినాడు వారు బల్లికి చెందిన దత్త కుటుంబ శాఖకు చెందినవారు అతని తండ్రి బ్రజమోహన్ దత్త ఒక మున్సిప్ మరియు డిప్యూటీ కలెక్టర్గా పనిచేసి ఆ తర్వాత జిల్లా న్యాయమూర్తి అయ్యారు అతను రంగాపూర్ నుండి ప్రవేశ పరీక్ష ఉత్తీర్ణుడై హిందూ కళాశాల నుండి తన ఎఫ్ఏ పూర్తి చేశాడు అతను న్యాయ శాస్త్రం ఉద్దేశించడానికి అలహాబాద్ వెళ్లారు ఆ తర్వాత అతను బెంగాల్ కు తిరిగి వచ్చి కృష్ణనగర్ ప్రభుత్వ కళాశాల నుండి తన ఎంఏ మరియు బిఎల్ పూర్తి చేసినారు కెరీర్ దత్త 1878లో కృష్ణనగర్ కాలేజీ ఎట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా తన వృత్తిని ప్రారంభించినాడు మరుసటి సంవత్సరం ఆయన శిరంపూర్ లోని శాస్త్ర నందాల ఇన్స్టిట్యూట్లో చేరి ఏడు నెలల పాటు ఆ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా పని చేసినాడు 1880 లో ఆయన భారీ సాల్లో బార్ లో చేరినాడు ఆయన లాభదాయకమైన వృత్తిని నిర్మించుకుని తన సంపాదనను పరోపకార కార్యక్రమాలకు ఖర్చు చేశారు అప్పటి భారీ సాల్ మెజిస్ట్రేట్ అయిన రమేష్ చంద్ర దత్త సూచన మేరకు ఆయన తన తండ్రి జ్ఞాపకార్థం 1884 జూన్ 27న బ్రజోమోహన్ పాఠశాలను స్థాపించినాడు. 1886లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ రెండవ సమావేశానికి అశ్విని కుమార్ దత్త ప్రతినిధిగా ఎన్నికయ్యాడు 1887 లో భారీ సాల్లో జిల్లా బోర్డును స్థాపించడానికి ఆయన చొరవ తీసుకున్నాడు అదే సంవత్సరంలో ఆయన బకర్గంజ్ హితయి శని సభను మరియు ఒక బాలికల పాఠశాలను స్థాపించినాడు ఆ సంవత్సరం ఆయన చెన్నైలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మూడవ సమావేశానికి హాజరై శాసనమండలిలో సంస్కరణల అవశ్యకతను గురించి మాట్లాడినారు, 1888 లో ఆయన భారీ సార్ పొలపాలక సంఘానికి ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యాడు 1889లో ఆయన బ్రాహ్మణోదయ కళాశాలను రెండవ శ్రేణి కళాశాలను స్థాపించినారు ఆయన కళాశాలలో 25 సంవత్సరాల పాటు ఆంగ్ల గౌరవ అధ్యాపకుడిగా పనిచేశాడు 1897లో ఆయన భారీ సాల్ పురపాలక సంఘానికి అధ్యక్షుడిగా నియమితులయ్యాడు 1898లో కాంగ్రెస్ రాజ్యాంగాన్ని రూపొందించే అధికారం గల కమిటీలో ఆయన ఎంపిక అయ్యాడు బెంగాల్ విభజన అతనిని స్వదేశీ ఉద్యమం వైపు ఆకర్షించేది స్వదేశీ ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడానికి మరియు విదేశీ వస్తువులను బహిష్కరించడానికి అతను స్వదేష్ బంధం సమితిని స్థాపించినాడు సూరత్ సమావేశంలో మితవాదులు మరియు అతివాదులు విడిపోయినప్పుడు అతను ఆ రెండు వర్గాల మధ్య రాజీ కుషించడానికి ప్రయత్నించినాడు 1908లో కొత్తగా ఏర్పడిన తూర్పు బెంగాల్ మరియు అస్సాం ప్రభుత్వం స్వదేష్ బంధం సమితిని నిషేధించి అతడిని యునైటెడ్ ట్రావెల్స్ లకు బహిష్కరించింది అక్కడ అతడిని లక్నో జైలులో నిర్బంధించినారు 19 లో విడుదలైన తర్వాత మోహన్ పాఠశాల మరియు బ్రూజోమోహన్ కళాశాలను నిలబెట్టడంపై దృష్టి పెట్టాడు ప్రభుత్వ సహాయాన్ని అంగీకరించడం తప్ప అతనికి మరో మార్గం లేదు 1912లో అతను పాఠశాల మరియు కళాశాల నిర్వహణకు రెండు వేరువేరు ట్రస్ట్ మండలకు అప్పగించవలసి వచ్చింది 1918 లో అతను భారత జాతీయ కాంగ్రెస్ బొంబాయి సమావేశానికి హాజరయ్యారు 1919 నాటికి భారీ సాల్ తుఫాను తర్వాత ఆయన చురుకుగా సహాయక చర్యలు చేపట్టినాడు 1921లో కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో ఆయన ఆయనసాత్మక సహాయ నిరాకరణ ఉద్యమానికి నాయకత్వం



వహించినాడు ఆ మహనీయునికి గౌరవం చూపడానికి మోహన్ దాస్ గాంధీ అదే సంవత్సరం భారీ సాల్కు వచ్చాడు అస్సాంలోని తేజాకు తోటల కార్మికులపై జరుగుతున్న అఘాయిత్యాలకు నిరసనగా ఆయన అస్సాం బెంగాల్ రైల్వే మరియు స్టీమర్ కంపెనీ సమ్మె చేస్తున్న కార్మికులతో కలిశాడు ఈరోజు అశ్విని కుమార్ దత్త గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

చిదంబర సుబ్రహ్మణ్యం గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

చిదంబరం సుబ్రహ్మణ్యం గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం సాధారణంగా సి ఎస్ అని పిలుస్తారు జననము 30 జనవరి 1910 మరణము, 7 నవంబర్ 2000 ఒక భారతీయ రాజకీయ నాయకుడు మరియు స్వాతంత్ర కార్యకర్త ఆయన కేంద్ర మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా మరియు రక్షణ మంత్రిగా పనిచేశాడు ఆ తర్వాత ఆయన మహారాష్ట్ర గవర్నర్గా పనిచేశాడు ఆహార మరియు వ్యవసాయ శాఖ మంత్రిగా ఆయన స్వామినాథన్ బి శివరామన్ మరియు నార్మల్ బోర్లాగులతో కలిసి ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధి శకమైన భారత హరిత విప్లవాన్ని ప్రారంభించినాడు హరిత విప్లవాన్ని తీసుకురావడంలో ఆయన ప్రోత్సహించిన పాత్రకు గాను 1998లో భారత దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను ఆయనకు ప్రధానం చేసినారు మహారాష్ట్ర గవర్నర్గా పదవీకాలం 15 ఫిబ్రవరి 19 90 నుండి 9 జనవరి 1993 వరకు కేంద్ర రక్షణ మంత్రి పదవి కాలం 28 జులై 1979 నుండి 14 జనవరి 1980 వరకు కేంద్ర ఆర్థిక మంత్రి పదవీకాలం 10 అక్టోబర్ 1974 నుండి 24 మార్చ్ 1977 వరకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి పదవి కాలం, 3 జూలై 1974 నుండి 10 అక్టోబర్ 1974 వరకు రెండవసారి పదవీకాలం 9 జూన్ 1964 నుండి 13 మార్చ్ 1967 వరకు వ్యక్తిగత వివరాలు పుట్టింది 30 జనవరి 1910 మరణము, 7 నవంబర్ 2000 రోజున వయస్సు 90 సంవత్సరములు పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ భారత జాతీయ కాంగ్రెస్ ఉర్సు విద్య మద్రాసు విశ్వవిద్యాలయం అవార్డులు భారతరత్న 1988 ప్రారంభ జీవితం మరియు విద్య సుబ్రహ్మణ్యం కోయంబత్తూరు జిల్లాలోని పుల్లాచి సమీపంలో ఉన్న సిగేటు పోలయం అని గ్రామంలో జన్మించినాడు ఇది ఫోర్త్ సెంటు జార్జ్ ప్రెసిడటటన్సీ పరిధిలోకి వస్తుంది ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రం సుబ్రహ్మణ్యం తన ప్రాథమిక విద్యను పొల్లాచిలో పూర్తి చేసి చెన్నైకి వెళ్ళినాడు అక్కడ చెన్నైలోనే ప్రెసిడటటన్సీ కళాశాలలో మద్రాస్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్నది భౌతిక శాస్త్రంలో బీఎస్సీ పూర్తి చేశాడు తర్వాత అతను చెన్నైలోని మద్రాస్ లా కాలేజీ నుండి అప్పుడు అదే విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్నది న్యాయ శాస్త్రంలో పొట్ట పొందినాడు తన కళాశాల రోజుల్లో అతను పెరియస్ స్వామి తూరం కెఎం రామస్వామి గౌండర్ భూమి అలగేషన్ మరియు జస్టిస్ అలని స్వామీ లతో కలిసి గోబిశెట్టిపాలయం నుండి వనమాలరు సంఘంను ప్రారంభించి పితాన్ అనే పత్రికను ప్రచురించినాడు అతని మామగారైన స్వామి సచ్చిదానంద అతని స్ఫూర్తి రాజకీయ జీవితం తొలి సంవత్సరాలు సుబ్రహ్మణ్యం తన కళాశాల రోజుల్లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన శాసన ఉల్లంఘన ఉద్యమంలో చురుకైన సభ్యుడుగా ఉన్నాడు 1942లో క్విట్ ఇండియా ఉద్యమం సమయంలో ఆయనను జైలులో పెట్టినారు ఆయన తర్వాత రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు మరియు భారత రాజ్యాంగ రూపకల్పనలో పాలుపంచుకున్నాడు ఆయన 1952 నుండి 1962 వరకు ముఖ్యమంత్రి రాజాజీ మరియు కె కామరాజుల ఆధ్వర్యంలో మద్రాస్ రాష్ట్రానికి విద్య న్యాయ శాఖ మంత్రిగా ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన ఆయన ఆ మొత్తం కాలానికి మద్రాస్ శాసనసభ సభ ప్రధమ నాయకుడిగా ఉన్నాడు ఆయన 1962లో లోక్ సభకు ఎన్నికై ఉక్కు మరియు గనుల శాఖ మంత్రి గారి పని చేసినాడు ఆ తర్వాత ఆయన ఆహారము మరియు వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేసినాడు ఆయన , 2 మీ 1971 నుండి 22 జూలై 1972 వరకు ప్రణాళిక సంఘం డిప్యూటీ చైర్మన్ గా పని చేసినాడు హరిత విప్లవం ఎమ్మెస్ స్వామినాథన్ మరియు బి శివరామన్లతో పాటు సుబ్రమణ్యం భారత దేశ ఆధునిక వ్యవసాయ అభివృద్ధి విధానానికి రూపశిల్పి ఆయన కార్యక్రమం విజయవంతం కావడంతో 1972లో భారత హరిత విప్లవంగా పిలువబడే రికార్డు స్థాయిలో గోధుమ జరిగింది ఆహార మరియు వ్యవసాయ శాఖ మంత్రిగా ఆయన అధిక దిగుబడిన విత్తన రకాలను మరియు ఎరువుల సాంద్ర వినియోగాని ప్రవేశపెట్టినాడు ఇది దేశంలో ధాన్యాల ఉత్పత్తి పెరగడానికి మరియు ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధి సాధించడానికి మార్గం సుగమం చేసింది ఆయన చేసిన కృషి గురించి డాక్టర్ నార్మ ను ఈ బోర్లాగ్ ఇలా రాశాడు వ్యవసాయ రంగంలో మార్పులు తీసుకురావడం లోనూ ఆ నూతన విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన రాజకీయ నిర్ణయాలు తీసుకోవడంలోనూ శ్రీ సుబ్రహ్మణ్యం గారి దార్శని కథను ప్రభావాన్ని ఎన్నటికీ తక్కువగా అంచనా వేయకూడదు శ్రీ సుబ్రహ్మణ్యం గారు మార్పును ప్రవేశపెట్టే మార్గదర్శక రాజకీయ శక్తిగా ఉన్న ఆ కాలంలోనే 1964 నుండి 1967 ఈ పురోగతికి గోధుమ ఉత్పత్తిలో పటిష్టమైన పునాదివేయబడింది అతను భారత శ్వేత విప్లవాని ప్రారంభించినప్పుడు హరిత విప్లవంలో ప్రధాన పాత్ర పోషించిన ఎమ్మెస్ స్వామినాథలను మరియు వర్గీస్ కొరియను నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్గా నియమించినాడు ఈ మొత్తం వ్యవహారంలో ఆపరేషన్ ఫ్లడ్ సుబ్రహ్మణ్యం పోషించిన కీలక పాత్ర గురించి పెద్దగా ప్రస్తావించలేదని కొరియన్ అంటారు అతను చెన్నైలో నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ మరియు తిరుచురాపల్లిలో భారతీ దాసన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ను స్థాపించినాడు ఆర్థిక మంత్రిత్వ శాఖ మరియు అత్యవసర పరిస్థితి 1969 లో భారత జాతీయ కాంగ్రెస్ చీలిపోయినప్పుడు ఆయన ఇందిర గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ఆర్ వర్గానికి తాత్కాలిక అధ్యక్షుడు అయ్యాడు తరువాత ఇందిరాగాంధీ ఆయనను కేంద్ర మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా నియమించినారు భారత రూపాయి విలువను



తగ్గించాలని ఆయనకు సలహా ఇచ్చారు మరియు 1976లో విమర్జెన్సీ సమయంలో ఆర్థిక మంత్రిగా ఉన్నారు. ఎమర్జెన్సీ తరువాత ఆయన ఇందిరతో విడిపోయి డి దేవరాజ్ ఉర్సు మరియు కాసు బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలోని చీరిక కాంగ్రెస్ వర్గం లో చేరినాడు తరువాత సంవత్సరాలు ఆయనను 1979లో చరణ్ సింగ్ కేంద్రం రక్షణ మంత్రిగా నియమించినాడు ఆయన 1990లో మహారాష్ట్ర గవర్నర్ అయ్యారు అప్పటికి భారత ప్రధానమంత్రి పీవీ నరసింహారావు పనితీరును విమర్శించిన తర్వాత ఆయన రాజీనామా చేసినాడు సుబ్రహ్మణ్యం 7 నవంబర్ 2000 రోజున చెన్నైలో 90 సంవత్సరాల వయసులో మరణించినాడు ఆయన మరణించే సమయానికి జవహర్లాల్ నెహ్రూ హాయంలో పనిచేసిన చివరి క్యాబినెట్ మంత్రిగా అలాగే శాస్త్రి మరియు నంద క్యాబినెట్లలో జీవించి ఉన్న చివరి క్యాబినెట్ మంత్రిగా ఉన్నాడు అవార్డులు భారతరత్న భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం 1998 వైబి చవాన్ జాతీయ సమైక్యత అవార్డు యు టాంట్ శాంతి పురస్కారం 1996 నార్మల్ బోర్లాగ్ అవార్డు 1996 అనువ్రత్ అవార్డు 1988 ఈరోజు చిదంబర సుబ్రహ్మణ్యం గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరుకుంటూ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫీచర్స్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీ ఐఎఫ్ఎస్సి కోడ్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

బిపిన్ చంద్రపాల్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్



బిపిన్ చంద్రపాల్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము, 7 నవంబర్ 185 బెడ్ రోజున మరణము 20 మే 1932 రోజున సుప్రసిద్ధ స్వాతంత్ర సమరయోధుడు లాల్ బాల్ పాల్ త్రయంలో మూడోవాడు సుప్రసిద్ధ స్వాతంత్ర సమరయోధుడు లాల్బాల్ త్రయంలో మూడవ వాడు 1905లో బెంగాల్ విభజన వ్యతిరేకంగా పోరాడినాడు జాతీయ ఉద్యమ పత్రిక బందే మాతరంను మొదలుపెట్టాడు ఆ పత్రికలో అరబిందో రాసిన వ్యాసానికి సంబంధించిన కేసులో వ్యతిరేకంగా సాక్ష్యం ఇవ్వనందున ఆరు మాసాలు జైలు శిక్ష అనుభవించినాడు తెలుగువారితో సహా ఎందరో భారతీయులను స్వాతంత్ర సమరం ముందు ఉత్తేజితులను చేసినాడు ఆపై గాంధీ సారిధ్యాన్ని ఆయన సిద్ధాంతలను ముఖ్యంగా ఖిలాఫత్ వంటి పోరాటాలలో ఆధ్యాత్మిక మతం స్వాతంత్రం పోరాటమునకు లంకె పెట్టడాన్ని వ్యతిరేకించినాడు బ్రహ్మ సమాజంలో సభ్యుడైన ఒక వితంతువును వివాహం చేసుకున్నాడు జననము, 7 నవంబర్ 1858 రోజున పోయిల్ హ్యాపీగాని సైలెంట్ జిల్లా బెంగాల్ ప్రెసిడటటన్సీ బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము 20 మే 1932 వయస్సు 73 సంవత్సరంలో మరణ స్థలం కలకత్తా పశ్చిమబెంగాల్ భారతదేశం పూర్వ విద్యార్థి కలకత్తా విశ్వవిద్యాలయం వృత్తి రాజకీయ నాయకులు రచయిత భారత స్వాతంత్ర ఉద్యమ ఉద్యమకారుడు సంఘసంస్కర్త సమస్త బ్రహ్మ సమాజం ఉద్యమం భారత స్వాతంత్ర ఉద్యమం జీవిత విశేషాలు బిపి చంద్రపాల్, 7 నవంబర్ 1858 రోజున నాటి బెంగాల్ లోని నేటిపాములదేశ్ సెల్ హార్ట్ లో జన్మించినాడు బ్రహ్మ సమాజంలో చేరి ఆ సిద్ధాంతాలను ప్రచారం చేసినాడు ప్రజలను ఉత్తేజపరిచే ఉపన్యాసకుడిగా పేరు పొందినాడు వందేమాతరం ఉద్యమ వ్యాప్తిలో భాగంగా రాజమండ్రిలో ఈయన ప్రసంగించిన ప్రాంతాన్ని పాల్ చౌక్ అని పిలుస్తున్నారు మచిలీపట్నంలోని ఆంధ్రజాతీయ కళాశాల ఉపన్యాసాల ప్రభావంతోనే ఏర్పాటు చేయబడింది ట్రిబ్యున్ న్యూ ఇండియా వందేమాతరం మొదలైన పత్రికలలో ఈయన రచనలు ఎన్నో ప్రచురించబడినాయి అనాటి రాజకీయాలు ప్రధాన పాత్రుడారులైన లాలా జగపతిరాయ్ బాలగంగాధర్ తిలక్ బిపిన్ చంద్రపాల్ అనే నాయక తయాన్ని లాల్ బాల్ పాల్ అని సగవురవంగా పిలిచేవారు ఉద్యోగం పబ్లిక్ ఓపెనింగ్ న్యూ ఇండియా పత్రికకు ఆన్ విలేకరిగా పనిచేసినడు తను పాత్రికేయుడుగా పనిచేస్తున్న కాలంలో జాతీయ వాదాన్ని ప్రచారం చేసినాడు చైనా రాజకీయాల్లో జరుగుతున్న పెను మార్పులు అలాగే ప్రపంచవ్యాప్తంగా పౌలు భౌగోళికంగా రాజకీయంగా ఉన్న పరిస్థితుల గురించి భారత ప్రజానీకాన్ని చైతన్య పరుసు ఆయన అనేక వ్యాసాలు ప్రచురించినాడు పాల్ తన రచనలలో భారతదేశ భవిష్యత్తుకు ఎటువంటి ప్రమాదాలు పొంచి ఉన్నాయో వివరిస్తూ ఒక ప్రత్యేక వ్యాసాన్ని రాసినాడు ఈరోజు బిపిన్ చంద్రపాల్ గారి జయంతి సందర్భంగా వారికి మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

నా రెడ్డి నరసింహారెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్.



మహాన్ న్యూస్ నవంబర్ 7 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. గాజుల రామారం:... కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు నా రెడ్డి పోలమ్మ భర్త నా రెడ్డి నరసింహారెడ్డి ఇటీవల మృతి చెందడంతో గాజులరామారంలోని పద్మావతి కన్వెన్షన్ లో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం నా రెడ్డి పోలమ్మతోపాటు కుటుంబ సభ్యులను ఫార్మర్షించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

రగోతంపల్లి గ్రామంలో 'అఖిల రాజ్ ఫౌండేషన్' నూతన కమిటీ ఎన్నిక



మహాన్ న్యూస్, దుబ్బాక,నవంబర్ 07: అఖిల రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రఘూతంపల్లి గ్రామంలో నూతన కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు. సమాజ సేవే ధ్యేయంగా, గ్రామాభివృద్ధి మరియు ప్రజల సంక్షేమానికి కృషి చేసేందుకు ఈ కమిటీని ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నూతన కార్యవర్గం వివరాలు: గ్రామ ధ్యక్షుడు: చింతల చంద్రం లి ఉప అధ్యక్షుడు: కర్రోల చంద్రం ప్రధాన కార్యదర్శి: సింగిరెడ్డి రాజిరెడ్డి కార్యదర్శి: మేరుగు స్వామి కోశాధికారి: కర్రోల శ్రీనివాస్ సలహాదారులు: చింతల దేవయ్య, కాస్తి నందయ్య ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అఖిల రాజ్ ఫౌండేషన్ మండల అధ్యక్షుడు ఫాకనాటి సునీల్ కుమార్, మండల కార్యదర్శి పిట్ల మహేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మండల నాయకులు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఫౌండేషన్ ఆశయాలకు అనుగుణంగా రగోతంపల్లి గ్రామంలో వివిధ సామాజిక, సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి, యువత భాగస్వామ్యంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి నూతన కమిటీ నిరంతరం అందుబాటులో ఉంటుందని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు చింతల చంద్రం తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ఫౌండేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

సివి రామన్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

సివి రామన్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం పూర్తి పేరు చంద్రశేఖర వెంకటరామన్ నోబెల్ బహుమతి పొందిన భౌతిక శాస్త్రవేత్త సి.వి.రామన్ ఎఫ్ ఆర్ ఎస్ జననము, 7 నవంబర్ 1888 రోజున మరణము 21 నవంబర్ 1970 రోజున భారతదేశంలో చెందిన భౌతిక శాస్త్రవేత్త రామన్ ఎఫెక్ట్ను కనిపెట్టాడు 1930 డిసెంబర్ లో రామన్ కు నోబెల్ బహుమతి వచ్చింది 1954లో భారత ప్రభుత్వం అతనిని భారతరత్న పురస్కారంతో సత్కరించింది అతని పరిశోధన ఫలితాన్ని ధ్రువపరిచిన రోజులు ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం గా మన భారత ప్రభుత్వం ప్రకటించింది జననము, 7 నవంబర్ 18 88 రోజున తిరుచిరాపల్లి మద్రాసు రాష్ట్రం భారతదేశ మరణము విలువ1 నవంబర్ 1970 వయసు 82 సంవత్సరంలో మరణస్త్రము బెంగుళూరు కర్ణాటక భారతదేశం జాతీయత భారతీయుడు భౌతికశాస్త్రం వృత్తి సంస్థలు భారత ఆర్థిక విభాగం ఇండియన్ అసోసియేషన్ ఫర్ కల్టివేషన్ ఆఫ్ సైన్స్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ చదువుకున్న సమస్యలు ప్రెసి డెన్సి కాలేజ్ డాక్టర్ రూరల్ విద్యార్థులు జిఎన్ రామచంద్రన్ ప్రసిద్ధి రామన్ ఎఫెక్ట్ ముఖ్యమైన పురస్కారాలు నోబెల్ పురస్కారం భారతరత్న లెనిన్ శాంతి బహుమతి విద్యాభ్యాసం బాల్యం చంద్రశేఖర్ వెంకటరామన్, 7 నవంబర్ 1888 రోజున తిరుచిరాపల్లి సమీపంలోని అయ్యన్ పెటాయ్ అనే గ్రామంలో ఒక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినాడు తాను ఎనిమిది మంది సహోదరులలో రెండవవాడు తన తండ్రి స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేసినాడు , 1882, లో తన తండ్రి విశాఖపట్నంలో ఏవి నరసింహారావు కళాశాలలో భౌతిక శాస్త్ర ఆచార్యులుగా ఉద్యోగంలో చేరినందున వారి కుటుంబం విశాఖపట్నంలో నివాసం ఉంది అతని విశాఖపట్నంలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేశాడు సివి రామన్ చిన్నతనం నుంచి విజ్ఞాన శాస్త్ర విషయాల పట్ల అమితమైన ఆసక్తిని ప్రదర్శించేవాడు అతని తండ్రి భౌతిక అధ్యాపకులు అవడం వలన అతని భౌతిక శాస్త్రం వైపు మరింత కుతూహలం పెంచుకునేలా చేసింది చిన్నతనం నుంచి తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్న రామన్ తన 12 ఏడ మెట్టుకులేషన్ ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించి పూర్తి చేసినాడు 1907లో ఎమ్మెల్సీ ఫిజిక్స్ లో యూనివర్సిటీకి అర్థములుగా నిలిచినాడు తన 18 ఏటనే కాంతికి సంబంధించిన ధర్మాలపై పరిశోధన వ్యాసం లండన్ నుంచి వెలువడే ఫిలాసఫికల్ మెగజైన్లో ప్రచురితమైంది అతనిలోని పరిశోధన అభివృద్ధిని పరిశీలించిన అధ్యాపకులు ప్రోత్సహించి ఇంగ్లాండ్ వెళ్లి పరిశోధన చేయమన్నారు కానీ ప్రభుత్వం నిర్వహించిన వైద్య పరీక్షలు ఒక వైద్యుడు ఇతను ఇంగ్లాండ్ వాతావరణానికి శారీ పడడని తేల్చడంతో అతను విరమించుకున్నాడు నన్ను అన్ఫిట్ అన్న ఆ డాక్టర్కు నేను ఎంతో రుణపడి ఉన్నాను అని తర్వాత రామన్ పేర్కొన్నాడు ఎమ్మెల్యే చదివి ఫైనాన్సు డిపార్ట్మెంట్లో ఉద్యోగం చేరినాడు 1907లో ఉద్యోగరీత కనకత్తాకు బదిలీ అయ్యాడు అక్కడ ఇండియన్ సైన్స్ అసోసియేషన్కు రోజు వెళ్లి పరిశోధన చేసుకునేవాడు రామన్న ఆసక్తిని గమనించిన కలకత్తా విశ్వవిద్యాలయం ఒప్పుకులపతి అశుతోష్ముఖర్జీ బ్రిటిష్ ప్రభుత్వానికి లేఖ రాస్తూ రామన్ సైన్స్ పరిశోధనలు పూర్తి కాలానికి ఉపయోగించుకుంటే బాగుంటుందని సూచించిన కానీ బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించలేదు ఉద్యోగానికి రాజీనామా చేసి పరిశోధనలు కొనసాగించాడు ఆ తరువాత తల్లితండ్రుల కోరిక మేరకు ఐపీఎస్ ఉత్తీర్ణుడై కలకత్తా ప్రభుత్వ ఆర్థిక శాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జర్నలిగా చేరినాడు ఉద్యోగంలో చేరే ముందు లోకసుందరి అమ్మాయిలతో వివాహమైంది ఒకసారి కలకత్తాలో ప్రయాణం చేస్తున్నప్పుడు బౌ బజార్ స్ట్రీట్ వద్ద ఇండియన్ అసోసియేషన్ ఫర్ కల్టివేషనల్ ఆఫ్ సైన్స్ అనే బోర్డు చూసి పరుగు పరుగున వెళ్లాడు ఆ సమస్త గౌరవ కార్యదర్శి అమృతలాల సర్కారులు కలిసి పరిశోధన చేయడానికి అనుమతిని పొందినాడు పరిశోధనలపై ఉన్న ఆసక్తి వలన తెల్లవారుజామున 5:30 కి ఐపీఎస్ కు వెళ్లేవాడు తర్వాత ఉదయం పదిగంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యోగం తిరిగి సాయంకాలం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పరిశోధన ఆదివారాలు సెలవులు దినాలు పరిశోధనలోనే గడిచివి అతని తల్లి పార్వతి హనుమాన్కు సంగీతంలో మంచి అభిరుచి ఉండేది ఆమె వేళను అద్భుతంగా వాయించేది అందుకే రామన్ తొలి పరిశోధనలు వయోలిన్ అమృతంగం వంటి సంగీత వాయిద్యాల గురు సాగినాయి విజ్ఞాన పరిశోధన కృష్ణ వలన తను చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి కలకత్తా యూనివర్సిటీ ఫిజిక్స్ ప్రొఫెసర్ గా చేరినాడు 1921లో లండన్ లో తన అధ్యయనం చేసిన సంగీత పరికరాల శబ్ద రహస్యాలపై ఉపన్యాసాలు ఇచ్చినాడు అప్పుడు శ్రోతల్లోనే ఒకరు ఇలాంటి అంశాలతో రాయల్ సొసైటీ సభ్యు కావాలనుకుంటున్నావా అంటూ నవ్వులాటగా అన్నప్పుడు ఆయనను పరిశోధనలపై మరింత ఆసక్తి పెరిగింది శబ్ద శాస్త్రం నుంచి తన పరిశోధనలను కాంతి శాస్త్రం వైపు మార్చినాయి తన చిరుగు ప్రయాణంలో ఊర్లో ప్రయాణిస్తున్నప్పుడు ఆకాశం సముద్రం నీరు రెండింటికి నీరు రంగు ఉండటం అతనిని ఆలోచింపజేసింది అప్పటిదాకా అనుకుంటున్నాట్లు సముద్రపు నీలిరంగుకు కారణం సముద్రం మీద ప్రతిఫలించడం కాదు సముద్రం సముద్రపు నీటి గుండా కాంతి ప్రవహించేటప్పుడు కాంతి పరిక్షేపణం చెందడమే కారణం అని ఊహించుకున్నాడు కలకత్తా చేరగానే తన ఊహను నిరూపించడానికి ద్రవాలు వాయువులు పారదర్శక ఘన పదార్థాలు కాంతి పరిక్షేపణం గురించి పరిశోధన చేసినారు అందుకు యువ శాస్త్రవేత్తలైన రామనాథన్ యేసుకృష్ణ అతనికి అండగా నిలిచినారు 1927 డిసెంబర్లో ఒకరోజు సాయంత్రం ఏఎస్కృష్ణ రామన్ వద్దకు పరిగెత్తుకొని వచ్చి కామ్టన్ భౌతిక శాస్త్రవేత్తకు నోబెల్ బహుమతి వచ్చిందని ఆనందంతో చెప్పగానే రామన్ ఎక్సలెంట్ న్యూస్ అని సంతోషపడ్డ కాప్టన్ ఫలితం ఎక్స్ కిరణాల విషయంలో నిజమైన కాంతి విషయాలలో నిజం కావాలి కదా అనే ఆలోచనలో పడ్డాడు చేసింది తగినంత అధునాతనమైన పరికరాలు లేకపోయినా రామంతల ఆలోచనకు ప్రయోగ రూపంలో జవాబు లభిస్తుందని నమ్మకంగా ఉన్నాడు అతను అనుకున్నట్టే 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ అంటే పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయువు మాధ్యమం ఉండ కాంతిని పరిసరించేటప్పుడు అది చాలా స్వభావాన్ని మార్చుకుంటుంది దృగ్వి శయాన్ని 1928 మార్చి 16న బెంగళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులు చూపించినాడు అందుకే బ్రిటిష్ ప్రభుత్వం 1999లో నైట్ ఫోటో బిరుదుతో సత్కరించింది ఈ రామన్ ఎఫెక్ట్ అసామాన్యమైనదని



అందులో 200 రూపాయలు కూడా విలువ చేయని పరికరాలతో ఆ దృగ్విషయ నిరూపణ జరగడం అద్భుతమైన దాని ప్రపంచ శాస్త్రజ్ఞులందరూ రామను అభినందించినారు ఈయన పరిశోధన యొక్క విలువను గుర్తించి లాంటి తర్ఫిలో నోబెల్ బహుమతి ప్రధానం చేసినారు ఆ మహానీయులు సేవలను భారత ప్రభుత్వం గురించి 1954లో భారతరత్న ఆవాడు భాస్కరించిన సమయంలో సందేశాత్మక ఉపన్యాసం ఇస్తూ విజ్ఞాన శాస్త్ర సారాంశం ప్రయోగశాలల పరికరాలతో వికసించదు నిరంతర పరిశోధన స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మధించి వేస్తాయి అన్న మాటలు నేటికీ ఆలోచింపజేసేవి రామన్ నా జీవితంలో ఒక విఫల ప్రయోగం ఎందుకంటే నేను నా మాతృభూమిలో నిజమైన సైన్స్ నిర్మాణం చేయగల అని అనుకున్నాను అంటూ చివరి వరకు భారతదేశంలో సైన్స్ అభివృద్ధికై పాటుపడ్డ మహనీయుడు 20 తారీకు నవంబర్ 1970 రోజున భౌతికంగా కన్నుమూసిన ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం గా ప్రకటించుకొని ఆయనను చిరంజీవిగా మనమధ్య నిలిపేలా కొన్ని సంస్థలు ఆయన పేరు మీద టాలెంట్ టెస్టులు సైన్స్ కు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నాయి విద్యార్థిని విద్యార్థుల్లో అతని స్ఫూర్తిని నింపుతూ సైన్స్ అంటే మాకు కలిగేలా చేస్తున్నాయి 1928 ఫిబ్రవరి 28న అతను రామన్ ఎఫెక్ట్ కు కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకుని భారత దేశంలో ఫిబ్రవరి 28 జాతీయ విజ్ఞాన దినోత్సవం నేషనల్ సైన్స్ డే జరుపుకుంటారు జాతీయ విజ్ఞాన దినోత్సవం 928లో ఫిబ్రవరి 28 రామన్ ఎఫెక్ట్ కు కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకొని భారత దేశంలో ఫిబ్రవరి 28 తారీకున జాతీయ విజ్ఞాన దినోత్సవం గా నేషనల్ సైన్స్ డే జరుపుకుంటారు ఈరోజు సివి రామన్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్ణాటక మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధులు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

నా అన్న బీసీ లెజెండ్ పద్మశాలి బెబ్బులి పులి మహేశ్వరం ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు అన్నగారి హావభావాలను అభినందిస్తూ శిరస్సు వంచి నమస్సుమాంజలు తెలుపుతూ జిల్లా జగన్



నా అన్నగారు పద్మశాలి బెబ్బులిపులి మరియు మా ఎల్బీనగర్ పద్మశాలి సంఘమునకు ముఖ్య సలహాదారులు మరియు మా ఎల్బీనగర్ పద్మశాలి సంఘం దసరా మేళా కార్యక్రమానికి ప్రతి సంవత్సరం అన్న గారితో పాటు వారి ఏకైక కుమారుడు కర్నాటి చంద్రకాంత్ మరియు అన్నగారి నలుగురు కూతుర్లు నలుగురు అల్లుళ్ళు అన్నగారి మనవాళ్లు మనవరాలు అన్నగారి జీవిత సహచరిణి అందరూ ప్రతి సంవత్స వచ్చి వారి ప్రత్యేక వంట మనిషి వెంకటేశం కురుమ తో పాటు వెంకటేశం అనుచరులు వెంకటేశం సహచరులు అందరు పాల్గొని మా దసరా మేళా కార్యక్రమంలో వందల నుండి వేల మంది వరకు అందరికీ రుచికరమైన భోజనాలు అనగా చికెన్ తో పాటు ఎగ్ కర్రీ మరియు రుచికరమైన వెజిటేబుల్ కూరగాయలు అన్నగారి సమీక్షంలో అన్నగారి ఆధీనంలో ఒక్కరోజు ముందు వచ్చి అన్నగారి కుటుంబ సభ్యులతో పాటు మా ఎల్బీనగర్ పద్మశాలి సమాజానికి మా ఎల్బీనగర్ దసరా మేళ కార్యక్రమానికి విచ్చేస్తున్న తెలంగాణ నలుమూలల నుండి నలు జిల్లాల నుండి విచ్చేస్తున్న పద్మశాలి సమాజానికి నేత సమాజానికి చేనేత సమాజానికి అన్నగారు చేయూతనిస్తూ అన్నగారి కుటుంబ సభ్యులందరూ పాల్గొని నలుగురు కూతుర్లు నలుగురు అల్లుళ్ళు కొడుకు కోడలు మనవాళ్లు మనవరాలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్న కర్నాటి మనోహర్ అన్నగారికి మరియు వారి కుటుంబ సభ్యులకు ముఖ్యంగా అన్నగారి ఏకైక కుమారుడు టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన అధ్యక్షుడు కర్నాటి చంద్రకాంత్ గారికి మరియు కర్నాటి కుటుంబ సభ్యులకు అందరికీ మా ఎల్బీనగర్ పద్మశాలి సంఘం తరపున జల్ల జగన్ ఉపాధ్యక్షుడు ఎల్బీనగర్ పద్మశాలి సంఘం దసరా మేళా కమిటీ తరపున అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ దసరా మేళ కమిటీ చైర్ పర్సన్ అన్నగారి అభిమాని అన్న గారి తమ్ముడిని రాముడికి లక్ష్మణుని రవితేజ గారిని అన్నగారి అభిమానిని కర్నాటి కుటుంబ సభ్యులకు సుపరిచితుడుని అలాగే కర్నాటి మనోహర్ అన్నగారి గురువుగారు మాజీ హోం శాఖ మాత్యులు తుళ్ళ దేవేందర్ గౌడ్ గారి మూడవ కుమారుడు బిజెపి రాష్ట్ర నాయకుడు వీరేందర్ గౌడ్ గారికి అత్యంత సన్నిహితునిగా గత 30 సంవత్సరముల నుండి వీరేందర్ గౌడ్ గారికి సేవలందిస్తున్న కౌకుంట్ల రవితేజ కర్నాటి మనోహర్ అన్న గారికి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ అన్నగారు ప్రతి సంవత్సరం నేను నిర్వహిస్తున్న దసరా మేళ కార్యక్రమానికి ఒక్కరోజు ముందు వచ్చి అన్న గారి కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని తెలంగాణ నలు జిల్లాల నుండి యావత్తు తెలంగాణ నుండి వచ్చేస్తున్న పద్మశాలి సమాజానికి నేత సమాజానికి చేనేత సమాజానికి వందల సంఖ్యలో వేల సంఖ్యలో అన్నగారు భోజనాలు వండించి వడ్డిస్తున్న అన్న గారి కుటుంబ సభ్యులకు కర్నాటి కుటుంబ సభ్యులకు కర్నాటి వంశానికి అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ దసరా మేళా కమిటీ చైర్ పర్సన్ కౌకుంట్ల రవితేజ అన్నగారి కుటుంబ సభ్యులకు అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ కర్నాటి మనోహర్ అన్న గారు ప్రస్తుతం వీరి వయస్సు 72 సంవత్సరములు అన్నగారు మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్య బిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ నిన్ను అభిమానించే కౌకుంట్ల రవితేజ మేళ కమిటీ చైర్ పర్సన్ కౌకుంట్ల

సంగారెడ్డిలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ లా కాలేజ్ ఫర్ మెన్‌లో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన డా ఐలపూర్ మాణిక్ యాదవ్ గారు

లా విద్యార్థులు సమాజంలో న్యాయ చైతన్యం తీసుకురావాలి

-- హైకోర్టు అడ్వకేట్ డా. ఐలాపూర్ మాణిక్ యాదవ్

సంగారెడ్డిలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ లా కాలేజ్ ఫర్ మెన్ జశీశ్రీశ్రీవస్త్రవ టశీతీ వీవఅ)లో హైకోర్టు అడ్వకేట్ డా. ఐలాపూర్ మాణిక్ యాదవ్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



నవంబర్ 07. ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి.9966132767. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగం, పౌరుల ప్రాథమిక హక్కులు, విధులు, ఉచిత న్యాయ సహాయం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సేవలు, మహిళలు మరియు బాలల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, నమోదు విధానం, బెయిల్ ప్రక్రియ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. ఐలాపూర్ మాణిక్ యాదవ్ మాట్లాడుతూ, న్యాయ విద్య అనేది కేవలం ఒక వృత్తిని సంపాదించుకోవడానికి మాత్రమే కాకుండా సమాజానికి సేవ చేయడానికి కూడా ఉపయోగపడాలని అన్నారు. లా విద్యార్థులు తమకు ఉన్న న్యాయ పరిజ్ఞానాన్ని పేదలు, బలహీన వర్గాలు, మహిళలు మరియు అణగారిన వర్గాలకు చేరవేయాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడం ద్వారా సమాజంలో న్యాయ చైతన్యాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో న్యాయవాదులుగా, న్యాయమూర్తులుగా ఎదగడంతో పాటు సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా కూడా నిలవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు న్యాయ అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలలు మరియు వెనుకబడిన వర్గాల ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి "జుఎబఎఫ్ఫ్వ, ూస్త్రఱ్ఫ్వ, ూతీస్త్రుఅఱఓవ" అనే సందేశాన్ని గుర్తుచేస్తూ, విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

దుబ్బాక అభివృద్ధిపై దృష్టి పెట్టండి

- నిధులు మంజూరైనా పెద్ద చెరువు పనులేవీ?
- దమ్ముంటే ఓటుకు నోటు ఆరోపణలపై ప్రమాణానికి సిద్ధమా?
- ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డికి కాంగ్రెస్ నేతల సవాల్



మహాన్ న్యూస్, దుబ్బాక,నవంబర్ 07: దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వంపై నిరాధార విమర్శలు చేయడం మానుకొని, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ హితవు పలికారు. దుబ్బాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముత్యంరెడ్డి కుటుంబాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్న ఎమ్మెల్యే.. దుబ్బాక అభివృద్ధికి ఏం కృషి చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఏడాది అమృత్ పథకం కింద దుబ్బాక పెద్ద చెరువు కట్ట సుందరీకరణ పనుల కోసం కేంద్ర ప్రభుత్వం రూ.3.65 కోట్ల (రూ.365 లక్షల) నిధులు మంజూరు చేసిందన్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయి ఆరు నెలలు గడుస్తున్నా నేటికీ పనులు ఎందుకు ప్రారంభం కాలేదని ప్రశ్నించారు. ఈ విషయంపై పత్రికల్లో కథనాలు వచ్చినా ఎమ్మెల్యే స్పందించకపోవడం శోచనీయమన్నారు. కాంట్రాక్టర్‌ను పిలిపించి మున్సిపాలిటీలో సమీక్ష నిర్వహించి పనులు ఎందుకు ప్రారంభించడం లేదని, కాంట్రాక్టర్‌ను బెదిరిస్తున్నారంటూ వస్తున్న ఆరోపణలపై ఎమ్మెల్యే వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిధులు వెనక్కి వెళ్లినా ఫర్వాలేదు కానీ, దుబ్బాక అభివృద్ధి జరగకూడదనే ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మైకులు పగలగొట్టడం, మంత్రుల కార్యక్రమాలను అడ్డుకోవడం, గేట్లు బద్దలు కొడతామంటూ వ్యాఖ్యలు చేయడం మానుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దేవుడి సాక్షిగా నిరూపించుకుందాం.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుకు రూ.1,000 నుంచి రూ.2,000 వరకు పంపిణీ చేశారనే ఆరోపణలు నిజం కాకపోతే ఎమ్మెల్యే తన స్వగ్రామంలోని రాములవారి ఆలయంలో పసుపు నీళ్లతో స్నానం చేసి నిరూపించుకోవాలని మచ్చ శ్రీనివాస్ సవాల్ విసిరారు. తాను కూడా దుబ్బాక వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రమాణం చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. నియోజకవర్గంలోని భూ వివాదాలు, ఎన్‌వోసీ జారీ, అధికారులతో జరిగిన లావాదేవీల్లో ఎమ్మెల్యే అనుచరుల పాత్ర ఉందని ఆరోపిస్తూ.. దీనిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. దుబ్బాక అభివృద్ధి నిలిచిపోవడానికి నైతిక బాధ్యత వహిస్తూ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మల్లుగారి చంద్రారెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ తునికి సురేశ్, జిల్లా కార్యదర్శి సత్తు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఐరన్ సాయితేజ గౌడ్, ఒడిచర్ల వెంకటేశం, నక్క బాలవెంకన్న తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

ఎన్.జి.రంగా గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్

ఎన్.జి.రంగా గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిద్దాం జగపతి శివ సంతాపం ప్రకటిస్తూ కారునాటి మనోహర్ మహేశ్వరం ఆచార్య గోగినేని రంగా నాయకులు అసలు పేరు జననము, 7 నవంబర్ 1900 రోజున మరణము 9 జూన్ 1995 ఎన్జి రంగా గా కూడా ప్రసిద్ధి చెందాడు ఈయన ఒక భారత స్వాతంత్ర సమరయోధులు సాంప్రదాయ ఉదారవాది పార్లమెంటేరియన్ మరియు రైతు నాయకుడు ఈయన స్వతంత్ర పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు రైతాంగ తత్వశాస్త్ర ప్రతిపాదకుడు రైతాంగ ఉద్యమానికి ఆయన చేసిన సేవలకు గాను పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్నాడు ఎన్జీరంగా 1930 నుండి 1991 వరకు ఆర్ దశాబ్దాల పాటు భారత పార్లమెంటులో పని చేసినారు లోక్సభ పార్లమెంటు సభ్యుడు పదవీకాలం 21 జనవరి 1918 నుండి 13 మార్చ్ 1991 వరకు పదవీకాలం 10 మే 1957 నుండి 31 మార్చి 1962 వరకు రాజ్యసభ పార్లమెంటు సభ్యులు పదవీకాలం 18 జూలై 1977 నుండి 8 జనవరి 1980 వరకు పదవీకాలం, 3 ఏప్రిల్ 1952 నుండి 16 మార్చ్ 1957 వరకు వ్యక్తిగత వివరాలు పుట్టింది, 7 నవంబర్ 1900 నిడుబ్రోలు మద్రాస్ ప్రెసి డటటన్సీ బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ భారతదేశం మరణము 9 జూన్ 1995 వయసు 94 సంవత్సరములు మరణ స్థలము గుంటూరు ఆంధ్ర ప్రదేశ్ భారతదేశం జీవిత భాగస్వామి భారతి దేవి విద్య ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం వృత్తి సామాజిక రాజకీయ కార్యకర్త బాల్యం రంగ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలోని నిడుబ్రోలు గ్రామంలో జన్మించినాడు అతను తన స్వగ్రామంలో పాఠశాల విద్యను అభ్యసించి గుంటూరులోని ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల నుండి మొట్టమధుడు అయ్యాడు అతను 19 26లో ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం నుండి అర్థశాస్త్రంలో బి- డిగ్రీని పొందినాడు భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత అతను మద్రాస్ చెన్నైలోని పచ్చయప్ప కళాశాలలో అర్థశాస్త్ర ప్రొఫెసర్గా బోధించడం ప్రారంభించాడు ఆక్స్ఫర్డ్ లో రంగా హెచ్ జి విల్స్ సిడ్నీ రాయిడ్ రిజల్ట్స్ మరియు జాన్ స్టువర్ట్ మిల్ రచనల్చే ప్రభావితుడయ్యాడు ప్రారంభంలో ఐరోపాలోని గిల్డ్ సోషలిజం పట్ల ఆకర్షితుడైనప్పటికీ యు.ఎస్. ఎస్ ఆర్ పురోగతి అతని మార్క్సిస్టుగా మార్చండి తర్వాత 1930లో రైతులపై స్టాని లిస్ట్ అణిచివేత మరియు బలవంతపు సామూహి కీకరణ రంగాను మార్క్ లిస్ట్ వర్గం నుండి దూరం చేసినాయి రంగా మద్రాసులో మహాత్మా గాంధీని కలుసుకొని ఆయన ప్రభావానికి ఎంతగానో ప్రభావితుడైన 1929లో శాసన ఉల్లంఘన ఉద్యమంలో చేరారు 1930లో కేంద్ర శాసనసభలో ప్రవేశంతో ఆయన ప్రధాన స్రవంతి రాజకీయాల్లో భాగమయ్యారు ఆయన సైమన్ కమిషన్ నివేదికను వ్యతిరేకించి లండన్ లో జరిగిన మొదటి రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు బ్రిటిష్ లేబర్ పార్టీ రాజకీయ పాఠశాల యొక్క పద్ధతి ఆధారంగా అతను రైతులను రాజకీయ చైతన్యం గల పౌరులుగా మార్చడానికి ఆంధ్రలో ఇలాంటి పాఠశాలలను స్థాపించినాడు మొదటి ఆంధ్ర రైతు పాఠశాల 1934లో అతని స్వగ్రామం నిడుబ్రోలులో ప్రారంభించబడింది స్వాతంత్ర ఉద్యమం 19 30 లో గాంధీజీ ఇచ్చిన పిలుపుతో ప్రేరణ పొంది రంగా స్వాతంత్ర ఉద్యమంలో చేరినాడు ఆయన 1933లో రైతు ఉద్యమానికి నాయకత్వం వహించినాడు గాంధీజీతో జరిపిన చర్చల గురించి ఆయన బాపు దీవెనలు బాపు దీవెనలు అనే పుస్తకాన్ని రాసినాడు భారత స్వాతంత్ర పోరాట క్రమంలో ఆయన 1933లో ఆంధ్రలో చారిత్రాత్మక రైతు ఉద్యమానికి నాయకత్వం వహించినాడు వెంకటగిరిలో జమీందారీ అణిచివేతకు వ్యతిరేకంగా జరిగిన రైతుల ఉద్యమానికి ఆయన మద్దతు ఇవ్వడంలో ఆయన రైతు సంఘం అనుకూల వాదన ప్రతిభంభించింది కాంగ్రెస్ లోని ఇతర సభ్యుల నుండి వ్యతిరేకత ఉన్నప్పటికీ ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వమని ఆయన గాంధీని ఒప్పించినాడు రైతుగా ఉద్యమం క్రమంగా తీవ్రమై భారత దేశంలోని మిగిలిన ప్రాంతాలకు వ్యాపించింది రైతాంగ రంగంలో జరిగిన ఈ విప్లవాత్మక పరిణామాలని ఏప్రిల్ 1936లో భారత జాతీయ కాంగ్రెస్ హక్కును సమావేశంలో అఖిల భారత కిసాన్ సభ ఏఐ కె ఎస్ ఏర్పాటుకు దారి తీశాయి దీనికి సహజంగా సరస్వతి మొదటి అధ్యక్షురాలిగా మరియు రంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు ఆగస్టు 1936లో విడుదలైన కిసాన్ మేనిఫెస్టో జమీందారీ వ్యవస్థ రద్దు మరియు గ్రామీణ రుణాల రద్దును డిమాండ్ చేసింది రంగా ఆ ప్రాంతంలోని రైతులను నిరంతరం సంఘటితం చేసినారు తన భార్య భారతి దేవితో కలిసి ఆయన సత్యాగ్రహం 1940 మరియు క్విట్ ఇండియా ఉద్యమం 1942 లలో పాలు పంచుకున్నాడు అలాగే రైతులను జాతీయ విమోచన ఉద్యమంతో అనుసంధానించడంలో కీలకపాత్ర పోషించినాడు ఆయన 1946లో రాజ్యాంగ సభకు సభ్యుడుగా ఎన్నికయ్యారు కొత్త రాజ్యాంగం ప్రకారం జరిగిన మొదటి ఎన్నికల తర్వాత వరకు భారత తాత్కాలిక పార్లమెంటులో సభ్యులుగా కొనసాగినాడు రాజకీయ జీవితం 1951లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని కలలో హోరాహోరిపూర్లో రంగా నీలం సంజీవరెడ్డి చేతిలో ఓడిపోయినాడు సైద్ధంతిక విభేదాలు కారణంగా రంగా మరియు టంగుటూరి ప్రకాశం కాంగ్రెస్ నుండి రాజీనామా చేసి హైదరాబాద్ రాష్ట్ర ప్రజా పార్టీని ఏర్పాటు చేసినారు వీధి తరువాత రంగా అధ్యక్షుడు రైతుల కోసం కృషి కార్ లోక్ పార్టీ కే ఎల్ పి గా చీలిపోయింది కే ఎల్ పి 1951 లోక్సభ ఎన్నికల్లో పోటీ చేసి ఒక సీటు గెలుచుకుంది కే ఎల్ పి 1952 మద్రాస్ శాసనసభ ఎన్నికలలో కూడా పోటీ చేసి 15 సీట్లు గెలుచుకుంది 1955 ఆంధ్ర రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజా పార్టీ మరియు కె.ఎల్.బి ఒక కూటమిని ఏర్పాటు చేశాయి మరియు కేఎల్పి 22 సీట్లు గెలుచుకుంది ఎన్నికల తర్వాత నెహ్రూ అభ్యర్థన మేరకు రంగా కెఎల్పిని కాంగ్రెస్ పార్టీలో విలను చేసినాడు ఆయన 1957 సార్వత్రిక ఎన్నికల్లో తెనాలి లోక్ సభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్కు ఎన్నికయ్యారు స్వతంత్ర పార్టీ నెహ్రూతో రంగాకు ఉన్న విభేదాలు మొదటి నుంచి స్పష్టంగా కనిపించినాయి భూ సంస్కరణలపై కుమారప్ప కమిటీ లో భాగంగా ఆయన భూ గరిష్ట పరిమితి చర్యలను సంప్రదించలేదు పంచవర్ష ప్రణాళికలు మరియు ప్రణాళిక సంఘం యొక్క మొత్తం సోషలిస్టు యంత్రాంగాన్ని కూడా రంగే వ్యతిరేకించారు మంత్రివర్గంలో మంత్రి పదవిని ఆఫర్ చేసినప్పటికీ ఆయన చేరడానికి నిరాకరించినాడు సహకార వ్యవసాయం కోసం నెహ్రూ చేసిన వాదనకు ప్రతిస్పందనగా ప్రభుత్వం ఆస్తి హక్కులను రద్దు చేయడానికి వ్యతిరేకించడానికి రంగా మచిలీపట్నంలో లక్షలాదిమంది రైతులను సమీకరించిన 1959 నాటి ఐ ఎన్ సి నా పూర్తి నిర్మాణం చివరి అంకం అయ్యింది కాంగ్రెస్ లోని సోషలిస్టు మావో యొక్క సామూహికరణ ఉద్యమాన్ని అనుకరించడానికి సహకార వ్యవసాయాన్ని ప్రతిపాదించినాడు అంతకంతకు సోషలిస్టుగా మారుతున్న భారత దేశంలో ఆస్తి హక్కులకు ముప్పు వాటిల్లడం విభిన్న వర్గాలకు చెందిన కాంగ్రెస్ వ్యతిరేక నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వతంత్ర పార్టీని



ఏర్పాటు చేసేలా ప్రేరేపించింది రంగా ఆ పార్టీకి మొదటి అధ్యక్షుడు అయ్యాడు స్వతంత్ర వాది అయిన పార్లమెంటు సభ్యుడుగా 1964లో ప్రతిపాదించబడిన 17వ సవరణపై జరిగిన చర్చల సమయంలో రంగా స్వేచ్ఛ కోసం చేసిన వాదన అత్యంత స్పష్టంగా కనిపించింది ఈ సవరణ రాష్ట్ర ప్రభుత్వాలకు సాధారణ రైతుల నుండి డబ్బు చెల్లించకుండా భూమిని స్వాధీనం చేసుకుని అధికారాన్ని ఇస్తుంది ఈ బిల్లుకు వ్యతిరేకంగా పార్లమెంటులో రంగా చేసిన ఉద్గీగా భరితమైన ప్రసంగం దాని ఓటమికి దారితీసింది రైతుల సంక్షేమం పట్ల రంగాకు ఉన్న శ్రద్ధను నెహ్రూ గుర్తించినారు ఆయన రంగాజీ పార్లమెంటులో ఉన్నంతకాలం భారతీయ రైతులు ఎలాంటి చింత లేకుండా నిద్రపోగలరు అని అన్నారు నెహ్రూను వ్యతిరేకించడం పై అడిగిన ప్రశ్నకు రంగా ఇలా స్పష్టం చేశారు అది రైతుల స్వేచ్ఛ కోసం మరియు ధర్మాన్ని రక్షించడం కోసం ఆయన రైతు వ్యతిరేక విధానాలు అల్లా కలిగే పరిణామాలను నేను ముందుగానే ఊహించినాను పండి జవాన్ నెహ్రూను వ్యతిరేకించడం నాకు రాజకీయంగా ప్రమాదకరమని పూర్తిగా తెలిసినప్పటికీ నా నమ్మకాలను కాపాడుకోవడానికి నా కర్తవ్యాన్ని నిర్మించినాను మరణము రంగ , 9 జూన్ 1995 రోజున మరణించినాడు రంగా మరణించినప్పుడు ప్రజా సమస్యలకు మరియు గ్రామీణ రైతులకు ఛాంపియన్గా నిలిచిన ఒక అత్యున్నత పార్లమెంటు దేశం కోల్పోయిందని ప్రధానమంత్రి పీవీ నరసింహారావు అన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు రోజులు రాష్ట్ర సంతాప దినాలుగా ప్రకటించింది ఈరోజు ఎన్జీ రంగా గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌర అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కానాటి అలుపెరుగని యువకుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

తెలంగాణ యువ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్



ఈరోజు జన్మదిన జరుపుకుంటున్న మా ప్రాంతవాసి మా కల్వకుర్తివాసి మా పాలమూరు ముద్దుబిడ్డ నల్లమల్ల పులిబిడ్డ నిన్ను మరువదు మా మహేశ్వరం గడ్డ అనే నినాదంతో మీకు ఈరోజు జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు ఎనుముల రేవంత్ రెడ్డి గారి జననము, 8 నవంబర్ 1969 రోజున తెలంగాణ రెండవ మరియు ప్రస్తుత ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న భారతీయ రాజకీయ నాయకుడు అతను 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలలో కొడంగల్ నియోజకవర్గం నుండి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పేరును నిర్ణయం చేసినట్లు ఢిల్లీలో 2023 డిసెంబర్ 5న ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేషనల్ జనరల్ సెక్రెటరీ కేసి వేణుగోపాల్ ప్రకటించినాడు ఆయన హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డిసెంబర్ 7న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినారు రెండవ తెలంగాణ ముఖ్యమంత్రి ప్రస్తుత పదవిలో ఉన్నాడు అధికార కాలం, 7 డిసెంబర్ 2023 శాసనసభ పక్ష నేత ప్రస్తుత పదవిలో అధికార కాలం , 7 డిసెంబర్ 2023 తెలంగాణ కాంగ్రెస్ కమిటీ మూడవ అధ్యక్షుడు ప్రస్తుత పదవిలో అధికారకాలం , 7 జులై 2001 లోక్సభ సభ్యుడు పదవీకాలం 23 మే 2019 నుండి, 8 డిసెంబర్ 2023 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు పదవీకాలం 2009 నుండి 2014 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడు పదవీకాలం 2007 నుండి 2009 మిడ్జిల్ జెడ్పిటిసి మహబూబ్నగర్ జిల్లా పరిషత్ మహబూబ్నగర్ జిల్లా పదవి కాలం 2006 నుండి 2007 వ్యక్తిగత వివరాలు, 8 నవంబర్ 1969 ప్రస్తుత వయసు 56 సంవత్సరంలో జన్మస్థలం కొండ రెడ్డి పల్లి గ్రామం వంగూరు మండలం నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ 2017 ప్రస్తుతం ఇతర రాజకీయ పార్టీలు తెలుగుదేశం పార్టీ 2008 నుండి 2017 వరకు తల్లిదండ్రులు ఎనుముల నరసింహారెడ్డి రామచంద్రమ్మ జీవిత భాగస్వామి గీతారెడ్డి వివాహము 1992 సంతానము నైమిశా వృత్తి రాజకీయ నాయకుడు తోలినాళ్ళు రేవంత్ రెడ్డి 1969 నవంబర్ 8న తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో జన్మించినాడు చిన్నప్పుడు నుండి రాజకీయాల్లో ఆసక్తితో ఉన్న ఆర్ట్స్ తో స్నాతకులు రేవంత్ రెడ్డికి మొత్తం ఏడుగురు సోదరులు ఒక సోదరి ఉన్నారు పెద్దన్న భూపాల్ రెడ్డి రిటైర్డ్ ఎస్సై రెండవ తిరుపతిరెడ్డి కొడంగల్ కాంగ్రెస్ ఇన్చార్జిగా పనిచేశాడు నాలుగవ సోదరులు జగదీశ్వర్ రెడ్డి యూఎస్లో స్థిరపడ్డాడు మరో ఇద్దరు సోదరులు కొండల్ రెడ్డి కృష్ణారెడ్డి హైదరాబాదులో వ్యాపారాలు చేస్తున్నారు మరో సోదరుడు కొండల్ రెడ్డి రేవంత్ రెడ్డి ఇద్దరు కవల సోదరులు వ్యక్తిగత జీవితము రేవంత్ రెడ్డి మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి తమ్ముడు కూతురు గీతారెడ్డిని ప్రేమించి పెద్దలను ఒప్పించి 1992లో వివాహం చేసుకున్నాడు వారికి ఒక కుమార్తె నైమిశా రెడ్డి ఉన్నారు రాజకీయ జీవితం ప్రారంభ రాజకీయ జీవితం రేవంత్ రెడ్డి విద్యార్థిగా ఉన్నప్పుడు ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ అయిన ఏపీ బీపీలో సభ్యుడిగా పని చేసినాడు 2006లో ఆయన స్థానిక సంస్థల ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి మిడ్జిల్ మండలం నుండి జెడ్పిటిసి సభ్యుడిగా ఎన్నికయ్యారు తర్వాత తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు చంద్రబాబు నాయుడుని కలిసి ఆ పార్టీలో చేరినాడు శాసనసభ్యులుగా ఎమ్మెల్యే 2009లో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కొడంగల్ నియోజకవర్గం నుండి పోటీ చేసి 46.46% ఓట్లతో గెలుపొంది నాడు ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన భారత జాతీయ కాంగ్రెస్ ఇంచార్ గుర్నాథ్ రెడ్డి పై విజయం సాధించినాడు 2009 నుండి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2014 నుండి 2018 వరకు తెలంగాణ శాసనసభలో ఎమ్మెల్యేగా సేవలందించినాడు 2014 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో పోటీ చేసి కొడంగల్ నుండి గుర్నాథ్ రెడ్డిపై , 14,614, ఓట్ల మెజారిటీతో తెలంగాణ శాసనసభకు ఎన్నికయ్యారు తెలంగాణ శాసనసభలో తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ గా ఎంపికయ్యాడు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వార్తలు రావడంతో 2017 అక్టోబర్ 25న తెలంగాణ టిడిపి ఫ్లోర్ లీడర్ పదవి నుండి ఆయనను తొలగించినారు 2017 అక్టోబర్ 31న ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరినాడు 2018 తెలంగాణ శాసనసభ ఎన్నికలలో కొడంగల్ నుండి భారతీయ జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి టిఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి చేతిలో ఓడిపోయినాడు ఇది ఎన్నికలలో ఆయనకు మొదటి ఓటమి 2018 సెప్టెంబర్ 20న ఉత్తంకుమార్ రెడ్డి స్థానంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్లు ఒకరిగా నియమితులయ్యారు లోక్సభ సభ్యుడిగా ఎంపీ 2014 శాసనసభ ఎన్నికలలో ఓటమి అనంతరం 2019 సార్వత్రిక ఎన్నికలలో మల్కాజిగిరి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి, 10,919, ఓట్ల మెజారిటీతో మొత్తం ఓట్లలో 38 63% గెలుపొందినాడు సమీప ప్రత్యర్థి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆయన ఉత్తంకుమార్ రెడ్డి స్థానంలో తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులయ్యాడు 2021 జులై 7న ఈ బాధ్యతలు స్వీకరించినాడు 2023 చేపట్టిన ప్రచారానికి నేతృత్వం వహించినాడు ఎన్నికలలో కాంగ్రెస్ 64 స్థానాలు సాధించి మెజార్టీ మార్కును దాటింది ఆయన కొడంగల్ కామారెడ్డి స్థానాల నుండి పోటీ చేసి కొడంగల్లో విజయం సాధించి కామారెడ్డిలో ఓటమిపాలయ్యాడు 2009 నుండి 2014లో విజయం తరువాత ఆయన మూడోసారి కొడంగల్ నియోజకవర్గం మిడ్జిల్ మండలం జెడ్పిటిసి సభ్యుడిగా విజయం సాధించి అతని 2007లో ఉమ్మడి నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు ఆయన ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరి 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుండి పోటీ గెలిచి తొలిసారిగా ఎమ్మెల్యేగా శాసనసభకు ఎన్నికయ్యారు అతను 2014లో ఫ్లో లీడర్ గా పనిచేసి 2017 అక్టోబర్లో టిడిపికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ తర్వాత 2018లో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యాడు ఆయన 2018 డిసెంబర్లో జరిగిన శాసనసభ ఎన్నికలలో కొడంగల్ నుండి పోటీ చేసి ఓడిపోయినాడు రేవంత్ రెడ్డి 2019 మే లో జరిగిన లోక్సభ ఎన్నికలలో మల్కాజిగిరి లోక్సభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి లోక్సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు ఆయన 2021 జూన్ 26న తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా నియమితులై 2021 జులై 7న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్యం ఠాకూర్ సమీక్షంలో అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసినాడు రేవంత్ సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో పోటీచేసి 119 నియోజకవర్గాలలో 64 అసెంబ్లీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులు గెలిచినారు రేవంత్ రెడ్డి 2023లో కొడంగల్ కామారెడ్డి నియోజకవర్గం నుండి పోటీ చేసి కామారెడ్డిలో ఓటమిపాలై కొడంగల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచినాడు ఈ సందర్భంగా కాంగ్రెస్ శాసనసభ పక్షం రేవంత్ రెడ్డిని సీఎల్పీ నేతగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రేవంత్ రెడ్డి 2023 డిసెంబర్ 7న తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసినారు ఈరోజు తెలంగాణ యువ ముఖ్యమంత్రివర్యులు మరియు మా ప్రాంతవాసి మా మహేశ్వరం ఫ్యూచర్ సిటీని స్వర్గీయ బెస్ట్ పార్లమెంటేరియన్ గా గుర్తింపు పొందిన సూదిని జైపాల్ రెడ్డి గారి నామకరణముచే మహేశ్వరం ఫ్యూచర్ సిటీని జిల్లాగా ఎంపిక చేసినందుకు మరియు మా మహేశ్వరం మండలాన్ని పూర్తిగా ఫీచర్ సిటీలో కలిపిన కలెక్టర్ రంగారెడ్డి జిల్లా గారు నారాయణ రెడ్డి గారికి ప్రత్యేకమైన అభినందనలు శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మీ అందరికీ సుపరిచితుడు మరియు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మీ కర్నాటి మనోహర్

ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి ఎం ఎస్ ఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సమావేశం

హాజరైన రావుగాళ్ల బాబు మాదిగ

మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్

మహేశ్వరం నవంబర్ 7 సమాజహితం , సామాజిక న్యాయం , సమానత్వం కోసం పోరాడుదాం. విద్యార్థుల ద్వారానే ద్యమాలు విజయవంతం. ఎస్సీ వర్గీకరణను సుదీర్ఘ పోరాటం చేసి విజయం సాధించుకున్న తరువాత కుల, మత, వర్గ లింగ వివక్షత లేని సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని సమాజహితం, సామాజిక న్యాయం , సమానత్వం కోసం భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధమవుతుందని ఎం ఆర్ పి ఎస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. తుక్కుగూడ శ్రీ కళాశ్రీ గార్డెన్స్ నందు ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి ఎం ఎస్ ఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సమీక్ష సమావేశం ఎం ఆర్ పి ఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు పెంటనోళ్ల నర్సింహా మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఇంచార్జిలు రాగల్ల ఉపేందర్ మాదిగ ఎం ఎస్ ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ లు మాట్లాడుతూ " ప్రపంచంలో ఏ ఉద్యమం విజయం సాధించినా దాని వెనుక విద్యార్థి శక్తి దాగి ఉందని అన్నారు.అలాగే ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించడానికి మాదిగ విద్యార్థులు కూడా అద్వితీయ పాత్రను పోషించారని అన్నారు .అయితే దేశంలో ఏండ్ల తరబడి సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు తీవ్రంగా కొనసాగుతున్నాయని అన్నారు.కుల మత లింగ వివక్షత ప్రజల్ని తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. అందువల్ల దేశంలో సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం రావాల్సిన అవసరం ఉందని అన్నారు.అలాగే అన్ని రకాల వివక్షతలు తొలగిపోవాలని అన్నారు.అందుకోసం మహనీయుల బాటలో భవిష్యత్తు ఉద్యమానికి మంద కృష్ణ మాదిగ శ్రీకారం చుట్టాలని అన్నారు. ఈ పోరాటం శక్తివంతంగా ముందుకు సాగాలంటే విద్యార్థులు ఉద్యమంలో భాగస్వాములు కావాలని అన్నారు.అందుకోసం విద్యార్థుల్లో చైతన్యం పెంపొందిస్తూ ప్రతి విద్యా సంస్థలో ప్రతి హాస్టల్లో నూతన ఎం ఎస్ ఎఫ్ కమిటీలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో ఎం ఎస్ ఎఫ్ కమిటీలు వేయాలని అన్నారు.నవంబర్ 22లోపు క్షేత్రస్థాయిలో విద్యార్థులతో సమావేశాలు జరిపి నూతన ఎం ఎస్ ఎఫ్ జిల్లా కమిటీలు ఏర్పాటు చేసి వారిని భవిష్యత్తు ఉద్యమానికి సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఆల్మస్గూడ దళిత క్రైస్తవ అమ్మాయిల దాడి ఘటనపై అరెస్టు చేసిన వ్యక్తి ఎవరో వారి వివరాలను పోలీసులు బహిర్గతం చేయాలని భాధిత అమ్మాయిలు ఎవరి అధీనంలో ఉన్నారో తెల్చాలని కోరారు. మతవైశ్యమ్యాలు లేకుండా రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నదని, చట్టాన్ని చేతులకు తీసుకొని మహిళలు అని చూడకుండా దాడులకు పాల్పడడం మంచి సంస్కృతి కాదని గుర్తుచేశారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధంగా తెలియజేయాలి కానీ దాడులు చేయడానికి మీరు ఎవరని..? ఇలాంటి ఘటనల మీద ప్రభుత్వం పోలీసు వ్యవస్థ సీరియస్ గా వ్యవహరించాలని



గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జాతీయ నాయకులు మేడ్చల్ జిల్లా ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఆల్ ఇండియా క్రైస్తవ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు విజయరావు, ఎమ్మెస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ, ఎం ఎస్ పి మేడ్చల్ మాజీ అధ్యక్షులు కేశపాక రామచంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ, నాని భానుప్రసాద్ మాదిగ, మహేశ్వరం మండల అధ్యక్షులు ప్రభాకర్ మాదిగ, జిల్లా మాజీ అధికార ప్రతినిది పోతుగంటి కృష్ణ మాదిగ, ఎర్ర కృష్ణ మాదిగ, ఎర్ర నవీన్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర గణేష్ మాదిగ, కాడిగాళ్ల ప్రవీణ్ మాదిగ, బుసన్న గారి శేఖర్ మహేశ్వరం మండల ఉపాధ్యక్షులు నడి కూడా అర్జున్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పెండ్యాల వంశీ మండల ఉపాధ్యక్షులు వికారాబాద్ రంగారెడ్డి మూడు జిల్లాలకు సంబంధించిన ప్రధాన నాయకత్వం తదితరులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

ఎమ్మెల్యే క్వార్టర్స్, హైదరగూడ -- హైదరాబాద్

తేదీ: 7 నవంబర్ 2026 । స్థలం: గవర్నర్ కోటా
ఎమ్మెల్సీ రేసులో నేను సైతం! మగ్గం నుంచి మండలికి..
బీసీల గొంతుకగా దాసు సురేశ్‌కు అవకాశం కల్పించండి! పద్మశాలి, బీసీ ఉద్యమ నాయకుడిగా చట్టసభలో ప్రాతినిధ్యం కల్పించాలన్న దాసు సురేశ్ విజ్ఞప్తికి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సానుకూల స్పందన దాసు సురేశ్‌కు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి -- బీసీ రాజ్యాధికార సమితి గౌరవాధ్యక్షులు దొంత ఆనందం తెలంగాణలో బీసీల రాజకీయ సాధికారత, సామాజిక న్యాయం, చేనేత పద్మశాలి వర్గ హక్కుల కోసం గత రెండు దశాబ్దాలుగా నిరంతరం పోరాడుతున్న బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్‌కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ఆ సమితి గౌరవాధ్యక్షులు, తెలంగాణ ఆర్టీసీ కార్మికుల జేఏసీ చైర్మన్ దొంత ఆనందం కోరారు. పద్మశాలి సామాజిక వర్గానికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన నేపథ్యంలో, తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని దాసు సురేశ్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన ఉద్యమం, తెలంగాణ బీసీ జేఏసీలో నిర్వహించిన బాధ్యతలు, చేనేత కార్మికుల సమస్యలపై పోరాటాలు, బీసీల రాజకీయ ప్రాతినిధ్యం కోసం చేస్తున్న కృషిని వివరించారు. ఈ విజ్ఞప్తిపై మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. ఉద్యమాల నుంచి చట్టసభల వరకు బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలి -- దొంత ఆనందం దొంత ఆనందం మాట్లాడుతూ.. దాసు సురేశ్ తెలంగాణ బీసీ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషిస్తూ, 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను బలోపేతం చేశారని తెలిపారు. బీసీ హక్కులు, చేనేత



కార్మికుల సంక్షేమం, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించారని కొనియాడారు. విద్యావంతుడైన దాసు సురేశ్ స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ వారసత్వం నుంచి వచ్చారని, ఉన్నత స్థాయిలో కొనసాగుతున్న ఐటీ ఉద్యోగాన్ని వదులుకొని గత రెండు దశాబ్దాలుగా ప్రజాసేవకు అంకితమయ్యారని పేర్కొన్నారు. మగ్గం దగ్గర ప్రారంభమైన ఆయన సామాజిక ప్రస్థానం చేనేత కార్మికుల ఆత్మహత్యల నివారణ, బాధిత కుటుంబాలకు న్యాయం, నేతన్నల సంక్షేమం కోసం సాగిన పోరాటాల నుంచి నేడు బీసీల రాజకీయ సాధికారత ఉద్యమం వరకు విస్తరించిందన్నారు. బీసీలు కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా రాజకీయ అధికారంలో, విధాన నిర్ణయాల్లో భాగస్వాములుగా ఎదగాలని, ఉద్యమాల నుంచి వచ్చిన నాయకులకు చట్టసభల్లో అవకాశం కల్పించినప్పుడే సామాజిక న్యాయం సార్థకమవుతుందని అభిప్రాయపడ్డారు. దాసు సురేశ్‌కు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అవకాశం కల్పించడం పద్మశాలి సమాజానికే కాకుండా యావత్ బీసీ సమాజానికి రాజకీయ గౌరవాన్ని అందించినట్లవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఈ అభ్యర్థిత్వాన్ని సానుకూలంగా పరిశీలించి అవకాశం కల్పించాలని కోరారు. ఇది బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పట్ల కాంగ్రెస్ పార్టీ నిబద్ధతను చాటుతుందని దొంత ఆనందం ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గౌరవాధ్యక్షులు దొంత ఆనందం, సీనియర్ నాయకులు మంద వెంకటస్వామి, మంద ఈశ్వర్, బాల్నే లలిత, పోషాల సరస్వతి, జాంగిరి ఇందిర, వెంకటేష్ యాదవ్, రాజు, పద్మ తదితర నాయకులు పాల్గొని దాసు సురేశ్ అభ్యర్థిత్వానికి మద్దతు, సంఘీభావం ప్రకటించారు.

కాంగ్రెస్ నాయకులు శ్రీ కొలను హనుమంత రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు మరియు వినతి పత్రాలు.



మహాను న్యూస్ నవంబర్ 7 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డిని పలువురు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంబండ వర్గాలు తదితరులు కలిసి దీపాలు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా హనుమంత రెడ్డి అందరికీ దీపాలు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంతోషం ఆరోగ్యం ఆయురారోగ్యాలతో ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

భారత ఎన్నికల సంఘం మరో అవకాశాన్ని కల్పించింది ఓటర్లకు-- శ్రీ కొలను హనుమంత రెడ్డి.

మహా న్ న్యూస్ నవంబర్ 7 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుత్బుల్లాపూర్ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి భారత్ ఎన్నికల సంఘం మరో అవకాశాన్ని కల్పించిందని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.



రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రయారిటీ సెక్టార్ లెండింగ్ నిబంధనలలో కీలక మార్పులు చేస్తూ నవంబర్ 5న తాజా ముసాయిదా విడుదల చేసింది.

నవంబర్ 07. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి ఇచ్చే రుణాలు.. అందులోనూ బంగారాన్ని తాకట్టు పెట్టి తీసుకునే వ్యవసాయ గోల్డ్ లోన్లపై =దీ× రూల్స్ మరింత కఠినతరం చేసింది. గతంలో రైతులు బంగారాన్ని కుదువపెట్టి సులువుగా అగ్రికల్చర్ లోన్ పొందేవారు. అయితే కొత్త నిబంధనల ప్రకారం.. కేవలం బంగారం విలువను మాత్రమే ప్రాతిపదికగా తీసుకుని లోన్ మంజూరు చేయడానికి వీలుండదు. వ్యవసాయ కార్యకలాపాల వాస్తవ అవసరాలు, భూమి వివరాలు, పండించే పంటలు వంటి అంశాలను బ్యాంకులు క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంటుంది. అయితే ఒక ముఖ్యమైన స్పష్టతను ఇస్తూ.. బంగారం ఆభరణాలను తాకట్టు పెట్టినంత మాత్రాన ఆ అగ్రి లోన్స్‌కూ ప్రయోజనాలకు అనర్హత కాదని రిజర్వు బ్యాంక్ స్పష్టం చేసింది. అయితే అగ్రి గోల్డ్ లోన్ రూల్స్ కఠినంగా మారడంతో బ్యాంకుల పరిశీలన విధానం పూర్తిగా మారనుంది. ఇకపై రైతులు సాగు చేసే భూమి ఎక్కడ ఉంది? ఏ పంటలు సాగు చేస్తున్నారు? వంటి పూర్తి వివరాలతో పాటు.. తీసుకున్న అప్పును సక్రమంగా వాడుతున్నారా లేదా అని పరిశీలించడానికి బ్యాంక్ అధికారులు నేరుగా పొలాలను సందర్శించి రికార్డులు నిర్వహించడం తప్పనిసరి చేశారు. ఒకవేళ భూమి రికార్డులు లేని కౌలు రైతులు లేదా భూమిలేని వ్యవసాయ కూలీలు అయితే.. వారి అర్హతను నిరూపించేందుకు ప్రత్యామ్నాయ ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. ఈ కొత్త నిబంధనల ద్వారా అగ్రికల్చర్ లోన్స్ పేరుతో జరిగే అవకతవకలకు, నిధుల మళ్లింపునకు చెక్ పెట్టాలని ఆర్‌బీఐ భావిస్తోంది. బంగారాన్ని తాకట్టు పెట్టి అప్పు తీసుకునే వెసులుబాటు



రైతులకు గతంలో మాదిరిగానే కొనసాగినప్పటికీ.. డాక్యుమెంటేషన్, వెరిఫికేషన్ ప్రక్రియ మాత్రం ఇకపై మరింత కఠినంగా ఉండనుంది. దీనివల్ల నిజమైన రైతులకు మాత్రమే బ్యాంకింగ్ రంగం నుంచి సకాలంలో సాయం అందే అవకాశం ఉంటుందని నిపుణులు అంటున్నారు.

సంగారెడ్డి పట్టణ అభివృద్ధే లక్ష్యం



మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ :7 మౌలిక సదుపాయాలకు పెద్దపీట సంగారెడ్డి పట్టణంలోని 9వ వార్డు సప్తగిరి కాలనీలో రూ.45 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను, అదేవిధంగా 35వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు శ్రీలత శ్రీశైలం, నర్సమ్మ ప్రసాద్ ,సంగీత మహేష్ సతీష్ రెడ్డి ,వంశీ, శైలేష్ రెడ్డి,రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు సురేష్, కిరణ్ రమేష్ వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. ఇట్లు కూన వనిత సంతోష్ మున్సిపల్ చైర్మన్ సంగారెడ్డి మున్సిపాలిటీ

ప్రేమ పెళ్లికి రక్తచరిత్ర ముగింపు!

గర్భిణి భార్యను హత్య చేసి గోదావరిలో పడేసిన పోలీస్ కానిస్టేబుల్



నవంబర్ 07. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యనే కడతేర్చిన కర్కోటక ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది. మూడు నెలల గర్భిణిగా ఉన్న భార్యను హత్య చేసి, మృతదేహాన్ని గోదావరి నదిలో పడేసినట్లు ఓ ఏఆర్ కానిస్టేబుల్ పోలీసుల విచారణలో అంగీకరించిన ఘటన సంచలనంగా మారింది. పోలీసు శాఖలో పనిచేస్తున్న వ్యక్తే ఈ దారుణానికి పాల్పడటం స్థానికంగా చర్చనీయాంశమైంది. సోషల్ మీడియా పరిచయం.. ప్రేమ వివాహం ములుగు జిల్లా ఏటూరునాగారం ప్రాంతానికి చెందిన భవానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం గోలియాతండాకు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ నరేందర్‌తో సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారడంతో ఇద్దరూ 2025 ఏప్రిల్‌లో ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ దంపతులు కొత్తగూడెంలోని ప్రగతినగర్‌లో నివాసం ఉంటున్నారు. అయితే కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. ఇంట్లోనే హత్య.. గోదావరిలో మృతదేహం భార్యాభర్తల మధ్య తలెత్తిన విభేదాల నేపథ్యంలో నవంబర్ 3వ తేదీన నరేందర్ తన భార్య భవానిని గొంతు నులిమి హత్య చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం. హత్య అనంతరం మృతదేహాన్ని కొంతసేపు ఇంట్లోనే ఉంచి, ఆ తర్వాత గోనె సంచిలో మూటకట్టి తన స్వగ్రామానికి తరలించినట్లు తెలుస్తోంది. అక్కడి నుంచి తన తండ్రి హరిలాల్ సహాయంతో మృతదేహాన్ని గోదావరి నదిలో పడేసినట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం. అదృశ్యం ఫిర్యాదుతో వెలుగులోకి విషయం భవాని కనిపించకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఈ క్రమంలో నరేందర్ కూడా తన భార్య కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయితే అతడి ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు లోతుగా విచారించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. తానే భార్యను హత్య చేసి గోదావరిలో పడేసినట్లు నరేందర్ అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. గుమ్మూరు వద్ద భవాని మృతదేహం లభ్యం నిందితుడు ఇచ్చిన సమాచారంతో పోలీసులు గోదావరి నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం బూర్గంపాడు మండలం గుమ్మూరు సమీపంలో భవాని మృతదేహాన్ని గుర్తించి వెలికితీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. హత్యలో ఇతరుల ప్రమేయం ఉందా? తండ్రి పాత్ర ఏమిటి? అనే కోణాల్లోనూ విచారణ చేపట్టినట్లు సమాచారం. మిగిల్చిన దారుణం కన్నవారికి కడుపుకోత మిగిల్చిన ఈ ఘటన పలువురిని కలచివేస్తోంది. మూడు నెలల గర్భంతో ఉన్న భవాని హత్యకు గురికావడంతో ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న దంపతుల జీవితంలో చోటుచేసుకున్న విభేదాలు చివరకు ఒక నిండు ప్రాణాన్ని బలిగొనడం విషాదకరం. - శ్రీనివాస్ నాయక్ స్టేట్ బ్యూరో, నిజం న్యూస్

దళిత బిఆర్ఎస్ సర్పంచ్ ప్రియాంక భర్త రాజేందర్ కు అవమానం...!



నవంబర్ 07. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767. - కోహీర్ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలి భర్త మల్లన్న పాటిల్ పై ఆరోపణ
సంగారెడ్డి:జహీరాబాద్, గ్రామ అభివృద్ధి పనుల నిమిత్తం ఎంపీని కలవడానికి వెళ్లిన ఓ దళిత బిఆర్ఎస్ సర్పంచ్ భర్తకు తీవ్ర అవమానం ఎదురైంది. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం గుర్జువాడ గ్రామ సర్పంచ్ ప్రియాంక రాజేందర్ శనివారం హైదరాబాద్‌లో తన ఆవేదనను వ్యక్తంచేశారు. గుర్జువాడ గ్రామ అభివృద్ధి పనులపై చర్చించేందుకు సర్పంచ్ ప్రతినిధి (భర్త) రాజేందర్ శనివారం హైదరాబాద్‌లో జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్‌ను కలవడానికి వెళ్లారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సువర్ణ భర్త మల్లన్న పాటిల్.. రాజేందర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. "నువ్వు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌వి కదా, మా కాంగ్రెస్ ఎంపీ దగ్గరకు ఎందుకు వచ్చావు?" అంటూ అందరి ముందు దుర్భాషలాడి, అవమానించారని బాధితుడు ఆరోపించారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అందరివాడని కాంగ్రెస్ అధిష్టానం గమనించాలని ఈ ఘటనపై సర్పంచ్ ప్రియాంక రాజేందర్ తీవ్రంగా స్పందించారు. "ఒక నియోజకవర్గ ఎంపీ అనే వ్యక్తి అన్ని పార్టీలకు, అన్ని కులాలకు, మతాలకు సేవకుడు. ఆయన కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు మాత్రమే ఎంపీ కాదు" అని ఆయన స్పష్టం చేశారు. తాము దళిత సామాజిక వర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అయినందుకే, అగ్రకులానికి చెందిన మండల కాంగ్రెస్ అధ్యక్షురాలి భర్త మల్లన్న పాటిల్ తమను ఈ విధంగా అవమానించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివక్షతను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, జిల్లా ఉన్నతాధికారులు గమనించాలని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల పట్ల ఇలాంటి ప్రవర్తన సరికాదని ఆయన డిమాండ్ చేశారు.

జిన్నారం మున్సిపాలిటీ సమావేశం మండల అధ్యక్షుడు కే జగన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వంగేటి ప్రతాపరెడ్డి గారు జిన్నారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పాల్గొనడం జరిగింది

నవంబర్ 07. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767.
మున్సిపాలిటీ లోని స్థానిక సమస్యలు ప్రస్తావిస్తూ తేదీ 10 మంగళవారం రోజు నాడు పెద్ద కంజర్ల నుండి శివానగర్ వరకు అధ్వానంగా ఉన్న రోడ్డును వెంటనే పునర్నిర్మించాలని భారతీయ జనతా పార్టీ జిన్నారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పెద్ద కంచర్ల చౌరస్తా దగ్గర ధర్నా చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలోని ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చానాయకులు రాజిరెడ్డి, కౌన్సిలర్లు స్వప్న రాజేందర్ రెడ్డి, వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు కృష్ణ, శ్రీనివాస్ యాదవ్, పూడూరు సుధాకర్, మహేష్ యాదవ్, వినయ్ కుమార్, దుబ్బ శ్రీనివాస్ గంగు లక్ష్మణ్ సిహెచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు





7 | ఆదివారం 8 నవంబర్ 2026

మహాన్ న్యూస్

ధరల మంటల్లో గ్రామీణ భారత్

నవంబర్ 07. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767.ఆదాయంలో 65 శాతం ఖర్చులకే 18.3 శాతం వడ్డీకి ప్రయివేటు అప్పులు అప్పుల ఊబిలో పల్లె కుటుంబాలుఆర్థిక భారం మోయలేక సతమతంగ్రామీణ ఆర్థిక పరిస్థితిపై నాబార్డ్ సర్వేలో వెల్లడైన చేదు నిజాలు దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గొప్పలు చెప్తున్నా.. గ్రామీణ కుటుంబాల బతుకులు మాత్రం భారంగా మారుతున్నాయి. పెరుగుతున్న ధరలు, పరిమిత ఆదాయాలు, తగ్గుతున్న పొదుపులు పల్లె ప్రజలను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. కుటుంబ అవసరాలు తీర్చుకోవడానికే ఆదాయం సరిపోని పరిస్థితి నెలకొంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై నాబార్డ్ తాజా సర్వేలో వెల్లడైన గణాంకాలు గ్రామీణ ప్రజల ఆర్థిక కష్టాలకు అద్దం పడుతున్నాయి. న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అభివృద్ధి, ఆర్థిక ప్రగతి అంటూ ప్రచారం చేసుకుంటున్నప్పటికీ గ్రామీణ భారతంలో సామాన్య కుటుంబాల ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. పెరుగుతున్న నిత్యావసర ధరలు, ఆదాయాల్లో పెద్దగా మార్పు లేకపోవడం, పొదుపు సామర్థ్యం పడిపోవడంతో పల్లె ప్రజలు అప్పులపై ఆధారప డాల్సి వస్తోంది. జాతీయ వ్యవసాయ, గ్రామీణాభి వృద్ధి బ్యాంకు (నాబార్డ్) నిర్వహించిన తాజా సర్వే ఈ పరిస్థితిని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, జమ్మూకాశ్మీ ర్‌లోని 600 గ్రామాల్లో 6 వేల కుటుంబాల నుంచి వివరాలు సేకరించారు. సెప్టెంబర్‌లో గ్రామీణ ద్రవ్యోల్బ ణం 6.08 శాతానికి చేరింది. ఆగస్టులో 5.24 శాతం, జులైలో 4.84 శాతంగా నమోదైంది. అంటే గ్రామీణ ప్రాంతాల్లో ధరల భారం క్రమంగా పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో కుటుంబాల కొనుగోలు శక్తి దెబ్బతింటోంది. ఆదాయం పెరిగింది కొద్దిమందికే గత ఏడాదిలో ఆదాయం పెరిగిందని 27.1 శాతం కుటుంబాలే చెప్పాయి. నాబార్డ్ సర్వే ప్రారంభమైనప్పటి నుంచి ఇదే అత్యల్పమవటం గమనార్హం. గతేడాది నవంబర్‌లో ఈ సంఖ్య 42.2 శాతంగా ఉంది. మరోవైపు 20.5 శాతం కుటుంబాల ఆదాయం తగ్గింది. 52.4 శాతం కుటుంబాల ఆదాయంలో ఎలాంటి మార్పూ లేదు. ఆదాయం పెరిగిన కుటుంబాల్లోనూ సగటు పెరుగుదల 10.5 శాతానికే పరిమితమైంది. ధరలు పెరుగుతున్న వేగానికి అనుగుణంగా ఆదాయాలు పెరగడం లేదని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. పొదుపునకు అవకాశం ఏది? గ్రామీణ కుటుంబాల ఆదాయంలో పొదుపు వాటా చరిత్రలోనే కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ప్రస్తుతం



నెలవారీ ఆదాయంలో 12.6 శాతం మాత్రమే పొదుపు చేస్తున్నారు. 2024 సెప్టెంబర్‌లో ఇది 16.8 శాతంగా ఉండేది. వచ్చిన ఆదాయంలో 65 శాతం నిత్యావసరాలు, ఇతర వినియోగ ఖర్చులకే వెచ్చిస్తున్నారు. మరో 13.2 శాతం రుణాల చెల్లింపులకు పోతోంది. తమ ఆర్థిక పొదుపు తగ్గిందని 32.1 శాతం కుటుంబాలు వెల్లడించాయి. పెట్టుబడులు తగ్గిన కుటుంబాల వాటా కూడా సర్వేలో అత్యధికంగా 20.2 శాతానికి చేరింది. ఆహారానికే ఆదాయంలో సగం కుటుంబాల నెలవారీ వినియోగ ఖర్చుల్లో ఆహారానికే 53.5 శాతం వెచ్చిస్తున్నారు. విద్య, వైద్యానికి 24.1 శాతం, వంటగ్యాస్, రవాణా వంటి ఇంధన అవసరాలకు 16.6 శాతం ఖర్చవుతోంది. ధరల ఒత్తిడి మరింత పెరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు. వచ్చే మూడు నెలల్లో ధరలు 5 శాతం, ఏడాదిలో 5.9 శాతం పెరుగుతాయన్న అంచనాలున్నాయి. సామాన్యులపై ధరల భారం తగ్గించాల్సిన ప్రభుత్వానికి ఈ పరిస్థితి సవాలుగా మారుతోంది. సంక్షేమ సాయం వాటా తగ్గుముఖం ప్రభుత్వ సబ్సిడీలు, ఆర్థిక బదిలీలు గ్రామీణ కుటుంబాల నెలవారీ ఆదాయంలో సగటున 8.3 శాతంగా ఉన్నాయి. ఏడాది క్రితం ఈ వాటా 9.3 శాతంగా ఉండేది. పీఎం కిసాన్, ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన వంటి పథకాల ద్వారా సాయం అందుతున్నప్పటికీ.. కుటుంబాల మొత్తం ఆర్థిక కష్టాలను అధిగమించేందుకు ఆ సాయం సరిపోవడం లేదనే పరిస్థితి కనిపిస్తోంది. భవిష్యత్తుపై తగ్గుతున్న భరోసా వచ్చే ఏడాదిలో ఆదాయం పెరుగుతుందని 67.9 శాతం కుటుంబాలు ఆశిస్తున్నాయి. అయితే ఉద్యోగాల విషయంలో ఆశావాదం గత సర్వేలతో పోలిస్తే తగ్గింది. ఉద్యోగ పరిస్థితులు మెరుగు పడతాయని లేదా యథాతథంగా ఉంటాయని 94.8 శాతం మంది భావిస్తున్నారు. గ్రామీణా భివృద్ధిలో రహదారులకు 45.3 శాతం కుటుంబా లు తొలి ప్రాధాన్యం ఇచ్చాయి. విద్య, విద్యుత్ తదుపరి స్థానాల్లో ఉన్నాయి. మొత్తంగా చూస్తే.. దేశ ఆర్థికాభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు, గ్రామీణ కుటుంబాలు ఎదుర్కొం టున్న వాస్తవ ఆర్థిక పరిస్థితులకు మధ్య అంతరం కనిపిస్తోంది. ఆదాయం పెరగక, ఖర్చులు తగ్గక, పొదుపు కరువై, అప్పుల భారం పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రజలకు ఉపశమనం కల్పించే చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని నాబార్డ్ సర్వే గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అప్పులే దిక్కవుతున్నాయి ధరల పెరుగుదల, ఆదాయాల స్తబ్ధతతో గ్రామీణ కుటుంబాలు అప్పుల బాట పడుతున్నాయి. అప్పులు పెరిగాయని చెప్పిన కుటుంబాల వాటా జులైలో 28.7 శాతం ఉండగా, తాజా సర్వేలో 32.4 శాతానికి చేరింది. 22.1 శాతం కుటుంబాలు ప్రయివేటు వ్యక్తులు, ఇతర అనధికారిక మార్గాల నుంచి రుణాలు తీసుకుంటున్నాయి. ఇలాంటి అప్పులపై సగటు వార్షిక వడ్డీ 18.3 శాతంగా ఉంది. కొందరు 30 శాతం లేదా అంతకంటే ఎక్కువ వడ్డీ చెల్లిస్తున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు అందుబాటులో ఉన్నాయనే ప్రచారానికి భిన్నంగా.. గ్రామీణ కుటుంబాల్లో ఒక వర్గం అధిక వడ్డీ భారాన్ని మోస్తోంది."

బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి దీపావళి పండుగ శుభాకాంక్షలు

--- నాయకుడు శంబిపూర్ కృష్ణ బి ఆర్ ఎస్.



మహాను న్యూస్ నంబర్ 7 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. హైదరాబాదులోని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బి ఆర్ ఎస్ నేత శంబిపూర్ కృష్ణ ఈ సందర్భంగా దీపావళి పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ కుక్కె సుబ్రమణ్య స్వామి వారి ప్రసాదాన్ని వారికి అందజేశారు ఈ కార్యక్రమంలో దుండిగల్ బి ఆర్ ఎస్ సర్కిల్ జనరల్ సెక్రెటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్ ఫాక్స్ డైరెక్టర్ అరుకుల జీతయ్య బి ఆర్ ఎస్ యువ నాయకులు శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి వెలుగుల సంబరాలు ??



నవంబర్ 07. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం ???? పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి జిన్నారం 18వ వార్డు కౌన్సిలర్ ఎర్రవల్లి దీనా ప్రవీణ్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను రాబోయే రోజుల్లో మరిన్ని కుటుంబాలలో వెలుగులు నింపాలని సంకల్పంతో మరిని ఇంద్రమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు.అలాగే రాబోయే రోజుల్లో కూడా ప్రతి నిరుపేద కుటుంబం ఇందిరమ్మ గృహాలు అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఏ ఒక్క నిరుపేద కుటుంబం ఇల్లు లేదని చింతించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇంద్రమ్మ గృహాలలో దీపావళి సంబరాలు చేసుకునే విధంగా ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకరయ్య గోకర వెంకటేష్ పల్నాటి భాస్కర్ యనగండ్ల నరేందర్ వడ్ల నరేష్ అనిల్ లాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాసర ట్రిపుల్ఐటీలో క్వాంటమ్ టెక్నాలజీ పరిశోధనలు.. 40 మందికి ఉచితంగా శిక్షణ

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :07-11-2026
నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్.
ముధోల్ భవిష్యత్ సాంకేతిక రంగంలో కీలకంగా మారనున్న క్వాంటమ్ టెక్నాలజీ విద్య, పరిశోధనలకు బాసర రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిపుల్ ఐటీ) వేదికగా ప్రత్యేక ముందడుగు పడింది. క్వాంటమ్ కమ్యూనికేషన్స్, వాటి అనువర్తనాలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ధోరణులపై మూడు రోజుల పాటు నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ) విజయవంతంగా ముగిసింది. విశ్వవిద్యాలయ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, ఐఐటీఎం సి-డాట్ సంజ్ఞ టెక్నాలజీస్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్యూక్లైర్‌వాయన్స్ క్వాంటమ్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ కల్నల్ (రిటైర్డ్) సాయి శంకర్ పి సుమారు రూ. 40 లక్షల విలువైన 40 అధునాతన క్వాంటమ్ టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ లైసెన్సులను విశ్వవిద్యాలయానికి ఉచితంగా అందజేశారు. వీటి సహకారంతో ఎంపిక చేసిన 40 మంది విద్యార్థులకు ఆరు నెలల క్వాంటమ్ టెక్నాలజీ సర్టిఫికేషన్ కోర్సును ఉచితంగా అందించనున్నట్లు ప్రకటించారు. ప్రారంభ కార్యక్రమంలో ఐఐటీఎం సి-డాట్ సంజ్ఞ టెక్నాలజీస్ ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ రవీంద్ర బార్లింగే ఆన్‌లైన్‌లో పాల్గొని క్వాంటమ్ ల్యాబ్‌ల ఏర్పాటు, విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధన ఫెలోషిప్‌లు, ప్రాజెక్టులకు నిధులు, ఉమ్మడి పరిశోధన అవకాశాలను వివరించారు. ముగింపు కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యాసంస్థలు ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమ నిర్వహణలో చొరవ చూపిన మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ ప్రతినిధి డాక్టర్ కె. మహేష్, ఆయన బృందాన్ని అభినందించారు. విశ్వవిద్యాలయంలో క్వాంటమ్ టెక్నాలజీకి ప్రత్యేకంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అకాడమిక్ పరిపాలన విభాగాన్ని ఆదేశించారు. కార్యక్రమ ముగింపులో ఎఫ్‌డీపీ కోఆర్డినేటర్ డాక్టర్ కె. మహేష్, కో-కోఆర్డినేటర్ జి. నాగరాజు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి చరణ్ రెడ్డి, అధ్యాపకులు, విశ్వవిద్యాలయ



పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమ విజయానికి సహకరించిన ఐఐటీఎం సి-డాట్ సంజ్ఞ టెక్నాలజీస్ ఫౌండేషన్, నిర్మల్ జిల్లా కలెక్టర్, క్యూక్లైర్‌వాయన్స్ క్వాంటమ్ ల్యాబ్స్ యాజమాన్యానికి విశ్వవిద్యాలయం కృతజ్ఞతలు తెలిపింది.

ఆర్సిపురం పిఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్సిపురం గ్రామ వృద్ధులకు దీపావళి చిరు కానుక పంపిణీ చేసిన రామచంద్రాపురం డివిజన్ తాజా మాజీ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు.

నవంబర్ 07. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767. ముందుగా రామచంద్రాపురం డివిజన్ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు.ఈరోజు రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న పిఎన్ ఫౌండేషన్ కార్యాలయంలో రామచంద్రాపురం గ్రామంలో ఉన్న వృద్ధులకు ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా తమ వంతు సహాయంగా దీపావళి పండుగ సందర్భంగా దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియ చేసి,వారికి చిరు కానుకలను పంపిణీ చేసిన రామచంద్రాపురం తాజా మాజీ కార్పొరేటర్ గారు.వారితో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు,నాయకులు,గ్రామస్తులు.



గంభీర్‌పూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులకు మద్దతు ధర అందించడమే లక్ష్యం

దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగర రవి

మహాన్ న్యూస్,దుబ్బాక, నవంబర్ 07: సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్‌పూర్ తో పాటు రాజక్కపేట, చికోడు, బల్వంతపూర్, పద్మశాలిగడ్డ, నర్లేన్‌గడ్డ, హసన్ మిరాపూర్ గ్రామాలలో ఐకేపీ (xఖూ) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగర రవి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం (ఖూవీ) రామకృష్ణ, సీసీలు, ఏఈఓలతో కలిసి ఆయన ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగర రవి మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. రైతులు పండించిన పంటకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అందేలా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తూకం, నాణ్యతా

పరిశీలన, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అన్ని అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. వరి కోతలు పూర్తయిన వెంటనే రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కడదూరి నరేందర్ రెడ్డి, మట్ట కిషన్ రెడ్డి, చర్లపల్లి బాల్‌రెడ్డి, పర్స నర్సింలు, ఎండీ అజీజ్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నందిమేడారం గురుకులంలో ర్యాగింగ్ కలకలం.. విద్యార్థిపై దాడి.

నవంబర్ 07. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నందిమేడారం బాలుర గురుకులంలో పదో తరగతి విద్యార్థిపై నలుగురు తోటి విద్యార్థులు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. బ్లాంకెట్ విషయంలో జరిగిన వివాదంతో విద్యార్థి వీపు, ముఖంపై పిడిగుద్దులు కురిపించినట్లు సమాచారం. గాయపడిన విద్యార్థికి ప్రిన్సిపాల్ ప్రథమ చికిత్స చేయించారు. బాధితుడి కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో ఎస్సై ఎంబడి శ్రీకాంత్ నలుగురు విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.



8 | ఆదివారం 8 నవంబర్ 2026

మహాన్ న్యూస్

ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం

పత్రికా ప్రకటన తేదీ: 07-11-2026 రంగారెడ్డి జిల్లా.

ఈ నెల 21వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేయాలి -- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ) ప్రక్రియలో భాగంగాముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు తుది జాబితాలో పేరు చేర్చుకునేందుకు మరో అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన, డూప్లికేట్ (నూరాణ) కేటగిరీలలో గుర్తించబడి ముసాయిదా జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించాలని ఎన్నికల సంఘం నిర్ణయించిందన్నారు. అర్హులైన ఓటర్ల జాబితాలను పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు ఎన్నికల సంఘం వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి అర్హులైన ఓటర్లను సంప్రదించి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి, వాటి సమర్పణ పై అవగాహన





కల్పించాలన్నారు. అనుబంధం-ఎ, బి, సి ద్వారా అవసరమైన వివరాలు, ప్రకటన పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. సంబంధిత ఈఆర్ఓ, ఏఈఆర్ఓ, బీఎల్ఓలకు నేరుగా లేదా ఈసీఐ నెట్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే అదే చిరునామాలో నివసిస్తున్న వారు తగిన ప్రకటనతో పాటు ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాలని, రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మారిన వారు పాత, కొత్త చిరునామాల వివరాలతో పాటు నివాస ధ్రువీకరణ పత్రాన్ని జతచేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో కొత్త ఓటరు నమోదుకు ఇప్పటికే ఫారం-6 సమర్పించిన వారు తిరిగి ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియపై విస్తృత ప్రచారం నిర్వహించి ఈ నెల 21వ తేదీలోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించేలా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరుకు తుది జాబితాలో పేరు నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చైనా క్షిపణులకు చెక్ పెట్టేందుకు అమెరికా మాస్టర్‌ప్లాన్

చైనా క్షిపణి సామర్థ్యం పెరుగుతుండటంతో అమెరికా తన సైనిక వ్యూహాన్ని మార్చుకుంటోంది. పశ్చిమ పసిఫిక్ ప్రాంతంలో వైమానిక కార్యకలాపాలను విస్తరించేందుకు రెండో ప్రపంచ యుద్ధం సమయంలో కీలకంగా పనిచేసిన విమానాశ్రయాలను మళ్లీ వినియోగంలోకి తీసుకురావాలని యోచిస్తోంది. ఇందులో జపాన్‌పై అణుబాంబు దాడులకు అమెరికా బాంబర్ విమానాలు ఉపయోగించిన టినియన్ దీవిలోని చారిత్రక ఎయిర్‌బేస్ కూడా ఉంది. కామన్‌వెల్త్ ఆఫ్ నార్తర్న్ మరియానా దీవుల పరిధిలోని నాలుగు ఎయిర్‌ఫీల్డ్‌ల లో సైనిక శిక్షణ, విమానాల రాకపోకలు, సరకు రవాణా కార్యకలాపాలను పెంచాలని అమెరికా వైమానిక దళం ప్రతిపాదించింది. అక్టోబర్ 28న అమెరికా వైమానిక దళ విభాగం విడుదల చేసిన నోటీసులో ఈ ప్రణాళిక వివరాలను వెల్లడించింది. ఈ నాలుగు ప్రాంతాల్లో ఏడాదికి మొత్తం 6,080 విమాన కార్యకలాపాలు నిర్వహించే అవకాశం ఉంది. ప్రతిపాదన ప్రకారం.. ఒక్కో ఎయిర్‌ఫీల్డ్‌లో ఏడాదికి 1,200 స్థిర రెక్కల విమానాల కార్యకలాపాలు, 320 హెలికాప్టర్ కార్యకలాపాలు చేపట్టవచ్చు. మరో ప్రత్యామ్నాయ ప్రణాళికలో ఈ సంఖ్యను వరుసగా 1,400, 384కు పెంచే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు. ఈ విన్యాసాల్లో గరిష్ఠంగా వెయ్యి మంది సైనికులు పాల్గొనవచ్చు. ఒక్కో ప్రాంతంలో 5.5 లక్షల గ్యాలన్ల వరకు ఇంధనం అవసరమవుతుందని అంచనా. తాత్కాలిక సైనిక వసతులు, విమానాల మరమ్మతులు, రవాణా ఏర్పాట్లతో పాటు రక్షణ చర్యల్లో భాగంగా చాఫ్, ఫ్లేర్స్ వినియోగం కూడా ఈ కార్యకలాపాల్లో భాగం కానుంది.

చైనా క్షిపణి ముప్పే ప్రధాన కారణం

చైనా సైనిక సామర్థ్యం, ముఖ్యంగా దాని క్షిపణి వ్యవస్థల



విస్తరణ నేపథ్యంలో అమెరికా ఈ చర్యలకు సిద్ధమవుతోంది. ఒకే సైనిక స్థావరంపై ఆధారపడకుండా విమానాలు, సిబ్బంది, పరికరాలను పలు ప్రాంతాలకు విస్తరించడమే అమెరికా వైమానిక దళం అనుసరిస్తున్న 'ఏజైల్ కాంబాట్ ఎంప్లాయ్‌మెంట్' (ఏసీఈ) వ్యూహం ముఖ్య ఉద్దేశం. శత్రుదేశం ఒక ప్రధాన స్థావరంపై దాడి చేసినా మిగిలిన ప్రాంతాల నుంచి కార్యకలాపాలు కొనసాగించేలా ఈ విధానం ఉపయోగపడుతుంది. తైవాన్ చుట్టూ యుద్ధ పరిస్థితులు తలెత్తితే పశ్చిమ పసిఫిక్‌లోని అమెరికా సైనిక స్థావరాలు చైనా క్షిపణులకు లక్ష్యంగా మారే ప్రమాదం ఉందని వాషింగ్టన్ ఆందోళన చెందుతోంది. గువామ్‌లోని ఆండర్సన్ వైమానిక స్థావరం అమెరికా కార్యకలాపాలకు కీలకం. అక్కడి రన్‌వేలు, ఇంధన నిల్వలు, రవాణా వ్యవస్థలకు నష్టం వాటిల్లితే యుద్ధ సమయంలో విమానాల మోహరింపు కష్టమవుతుంది. గువామ్‌కు ఉత్తరాన 100 నాటికల్ మైళ్లలోపే ఉన్న నార్తర్న్ మరియానా దీవులు ఈ సమస్యకు ప్రత్యామ్నాయంగా మారవచ్చని అమెరికా భావిస్తోంది. వాణిజ్య విమానాశ్రయాల నుంచి తాత్కాలిక ఏర్పాట్లతో పనిచేసే ప్రాంతాల వరకు భిన్నమైన వాతావరణా ల్లో సైనిక కార్యకలాపాలను పరీక్షించేం దుకు ఈ నాలుగు ఎయిర్‌ఫీల్డ్‌లు ఉపయోగపడనున్నాయి. ఈ ప్రణాళిక ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో తన వైమానిక బలగాల మోహరింపును మరింత విస్తరించాలని అమెరికా లక్ష్యంగా పెట్టుకుంది.

ఆకాశమే హద్దుగా.. 13,629 అడుగుల ఎత్తులో భారత వాయుసేన ప్రపంచ రికార్డు

లడఖ్‌లో భారత వాయుసేన చారిత్రక ఘనత

13,629 అడుగుల ఎత్తులో ఐఎల్-76ఎండీ ల్యాండింగ్

న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌లో విజయవంతంగా దిగిన విమానం

ఈ తరహా విమానానికి ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ల్యాండింగ్

ఎల్‌ఏసీకి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఎయిర్‌ఫీల్డ్

తక్కువ గాలి సాంద్రతలో ల్యాండింగ్ చేయడం సవాలు

లడఖ్‌లో భారత వాయుసేన అరుదైన ఘనత సాధించింది. అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో భారీ విమానాలను నడిపే సామర్థ్యాన్ని చాటుతూ.. ఐఎల్-76ఎండీ రవాణా విమానాన్ని 13,629 అడుగుల ఎత్తులో విజయవంతంగా ల్యాండ్ చేసింది. తూర్పు లడఖ్‌లోని న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌లో ఈ చారిత్రక ల్యాండింగ్ జరిగింది. ప్రపంచంలో ఈ తరహా విమానానికి ఇదే అత్యంత ఎత్తులో జరిగిన ల్యాండింగ్ అని భారత వాయుసేన ప్రకటించింది.

ఈ ఘనతకు సంబంధించిన ఫొటోలు, వీడియోను వాయుసేన సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. విమానం సామర్థ్యంతోపాటు సిబ్బంది నైపుణ్యం, కచ్చితత్వం, వృత్తి నైపుణ్యానికి ఈ విజయం నిదర్శనమని పేర్కొంది. దేశ వ్యూహాత్మక రవాణా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే కీలక ముందడుగుగా అభివర్ణించింది. చైనా సరిహద్దులోని వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ)కి సమీపంలో న్యోమా ఎయిర్‌ఫీల్డ్ ఉంది. సరిహద్దుకు సుమారు 25 కిలోమీటర్ల దూరంలో



ఉండటంతో సైనికపరంగా దీనికి ఎంతో ప్రాధాన్యం ఉంది. ఇక్కడి ఎత్తైన ప్రాంతాల్లో గాలి సాంద్రత తక్కువగా ఉంటుంది. దీంతో విమానాలకు ఇంజిన్ పనితీరు, గాల్లోకి లేచే సామర్థ్యం తగ్గుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో భారీ రవాణా విమానాన్ని సురక్షితంగా దించడం సవాలుతో కూడుకున్న పని. రష్యా మూలాలున్న ఐఎల్-76ఎండీ నాలుగు ఇంజిన్ల భారీ రవాణా విమానం. సైనికులు, ఆయుధ సామగ్రి, ఇతర భారీ సరకులను మారుమూల ప్రాంతాలకు తరలించేందుకు వాయుసేన దీన్ని వినియోగిస్తోంది. న్యోమాలో ఈ విమానం ల్యాండింగ్ కావడం సరిహద్దు ప్రాంతాల్లో సైనిక అవసరాలకు వేగంగా స్పందించే భారత సామర్థ్యాన్ని చాటిందని రక్షణ రంగ వర్గాలు పేర్కొంటున్నాయి.

శంకర్‌పల్లి మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన గోపులారం మాజీ సర్పంచ్ పాడువు శ్రీనివాస్



చేవెళ్ల నవంబర్ 7మహాన్ న్యూస్ ప్రతినిధి **శ్రీపాల్** దీపావళి పండుగను పురస్కరించుకొని శంకర్‌పల్లి మండల ప్రజలకు గోపులారం గ్రామ మాజీ సర్పంచ్ పొడువు శ్రీనివాస్ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు. శంకర్‌పల్లి మండల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

దీపావళి వేళ బాణాసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి

దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్



మహాన్ న్యూస్ దుబ్బాక, నవంబర్ 07: దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా కాల్చే సమయంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ సూచించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. బాణాసంచా కాల్చే సమయంలో ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ కాటన్ దుస్తులు ధరించాలని, బాణాసంచా కాల్చే ప్రదేశంలో ముందస్తుగా నీటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పాదరక్షలు తప్పనిసరిగా ధరించాలని, పిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రుల పర్యవేక్షణలోనే కాల్చాలని పేర్కొన్నారు. బాణాసంచా కాల్చే సమయంలో నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఏదైనా ప్రమాదం జరిగి గాయాలైతే ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్య చికిత్స పొందాలని సూచించారు.

గాంధీ, నెహ్రూల స్థాయి మోదీకి ఎప్పటికీ రాదు!

కొచ్చి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ ప్రభుత్వంపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూలతో పోలిస్తే మోదీ స్థాయి ఎప్పటికీ సరిపోదని వ్యాఖ్యానించారు. మోదీ మరో 120 ఏళ్లు అధికారంలో కొనసాగినా ఆ మహానేతలు దేశానికి చేసిన సేవలకు సమానమైన సేవలు చేయలేరని విమర్శించారు. స్వాతంత్ర్య పోరాటంలో మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న భావజాల సంస్థ పాత్రపై కూడా అభ్యంతరాలు వ్యక్తం చేశారు. శనివారం కేరళలోని కొచ్చిలో నిర్వహించిన 'జంతర్ మంతర్ ఎట్ కొచ్చి' నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

గాంధీ దేశ ఆత్మ.. అంబేడ్కర్ వెన్నెముక

మహాత్మా గాంధీని భారతదేశ ఆత్మగా, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను దేశ వెన్నెముకగా, జవహర్‌లాల్ నెహ్రూను దేశ మేధస్సుగా అభిజీత్ దీప్కే అభివర్ణించారు. ఈ ముగ్గురు మహానేతలు దేశ నిర్మాణానికి చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న భావజాల సంస్థ ఎలాంటి పాత్ర పోషించలేదని, వలస పాలకులకు సేవ చేయడానికే పరిమితమైందని ఆరోపించారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహానేతలు పోరాడుతుంటే, అప్పటి ఆ సంస్థ బ్రిటిష్ పాలకులకు అనుకూలంగా వ్యవహరించిందని విమర్శించారు.

ఓటు హక్కును హరిస్తున్నారా?

ప్రజల ఓటు హక్కును నియంత్రించేందుకు ప్రధాని మోదీ, బీజేపీ ప్రయత్నిస్తున్నారని దీప్కే ఆరోపించారు. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎ×=) ప్రక్రియను ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు ఉపయోగిస్తున్నారని విమర్శించారు. ఈ ప్రక్రియ పేరుతో దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఓటర్ల పేర్లు తొలగించారని ఆరోపించారు. స్వతంత్ర, నిష్పక్షపాత ఎన్నికల వ్యవస్థ ఏర్పడే వరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

త్రివర్ణ పతాకం ఎగురవేస్తూనే ఉంటా

త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినందుకు తనను, తన ఇద్దరు సోదరులను జైలులో పెట్టారని అభిజీత్ దీప్కే వెల్లడించారు. దేశంలోని ప్రతి ప్రాంతంలోనూ జాతీయ జెండాను ఎగురవేస్తానని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనక్కి తగ్గేది లేదని ప్రకటించారు. తనను ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు సహా దేశంలోని ఏ ప్రాంతంలోనైనా అరెస్టు చేసుకోవచ్చని సవాల్ విసిరారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా మళ్లీ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తానని స్పష్టం చేశారు.

ప్రకాశ్ రాజ్ ఆహ్వానంతో కొచ్చికి

కేరళలోని కొచ్చిలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి స్థానిక నిర్వాహకులతో పాటు ప్రముఖ నటుడు, సామాజిక కార్యకర్త ప్రకాశ్ రాజ్ తనను ఆహ్వానించారని దీప్కే తెలిపారు. వారి ఆహ్వానం మేరకే తాను కొచ్చికి వచ్చినట్లు చెప్పారు. దేశంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగే వరకు ఎస్ఐఆర్‌పై తమ ఉద్యమం కొనసాగుతుందని పునరుద్ఘాటించారు. ప్రజాస్వామ్య పరిరక్షణే తమ ఉద్యమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

చమురు శుద్ధిలో భారత్ దూకుడు..

ముడి చమురు అవసరాల్లో దాదాపు 88 శాతం దిగుమతులపైనే ఆధారపడుతున్న భారత్.. శుద్ధి చేసిన పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతుల్లో మాత్రం ప్రపంచంలో కీలక శక్తిగా ఎదుగుతోంది. అమెరికా, ఐరోపా దేశాలు చమురు శుద్ధి సామర్థ్యాన్ని తగ్గించుకుంటుంటే.. భారత్ మాత్రం దాన్ని విస్తరిస్తోంది. దీంతో అంతర్జాతీయ చమురు మార్కెట్‌లో దేశానికి వ్యూహాత్మక ఆధిక్యం లభిస్తోందని 'ఇండియా నెరేటివ్' కథనం విశ్లేషించింది. 2026 ఏప్రిల్ నాటికి భారత్ చమురు శుద్ధి సామర్థ్యం ఏడాదికి 267.1 మిలియన్ టన్నులుగా ఉంది. రోజుకు సుమారు 53 నుంచి 56 లక్షల బ్యారెళ్లకు సమానమైన ఈ సామర్థ్యంతో ప్రపంచంలో నాలుగో స్థానంలో నిలిచింది. అమెరికా, చైనా, రష్యా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. 2030 నాటికి శుద్ధి సామర్థ్యాన్ని 300 మిలియన్ టన్నులకు పెంచాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. దీర్ఘకాలంలో 400 మిలియన్ టన్నులకు చేర్చాలని భావిస్తోంది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551